1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health — Best for Readers — THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 256 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 20 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 256 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 20 July 2025 PAGES : 8 PRICE : 3/-


# పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 19)

ఏపీలో పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పీ4 అమలు కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. బంగారు కుటుంబాలు- మార్గదర్శులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఉగాది రోజు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ప్రభుత్వం బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియ చేపట్టింది. పీ-4లో దాదాపు 13 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించింది. మార్గదర్శులుగా 1.40 లక్షల మంది పారిశ్రామిక వేత్తలు, ప్రవాసాంధ్రులు ముందుకొచ్చారు. పీ4 ద్వారా హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించడంతో భావోద్వేగానికి గురైన కృష్ణా జిల్లా వాసి పావని కంటతడిపెట్టుకున్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. " డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయారు. మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తుపెట్టుకుంటుంది. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక కార్యక్రమాలు చేశాను. జన్మభూమి, ప్రజల వద్దకు పాలన, శ్రమదానం వంటి కార్యక్రమాలు చేశాం. పచ్చదనం-పరిశుభ్రత, నీరు-మీరు వంటి అనేక కార్యక్రమాలు చేశాం. పేదరిక నిర్మూలన ఇప్పటిది కాదు.. ఎన్టీఆర్ సిద్ధాంతమిది. ఆనాడు వెలుగు కార్యక్రమం తీసుకొచ్చాం. దీని ముఖ్య ఉద్దేశం పేదరిక నిర్మూలన. ఆర్థిక సంస్కరణ వల్ల సంపద సృష్టించడం చాలా సులభమైంది.

భూమిపై ఎవరూ శాశ్వతం కాదు.. వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు. మనుషులుగా బతకాలి.. చనిపోయాక కూడా మనల్ని గుర్తుపెట్టుకునేలా పనులు చేయాలి. మానవత్వంతో మంచి సమాజం కోసం పనిచేయాలని కోరుతున్నా. మార్గదర్శుల చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి. -మిగతా 2లో

# నెహ్రూ భారత్‌ను రెండు సార్లు విభజించారు ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 19)

మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూభారత దేశాన్ని రెండుసార్లు విభజించారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే.. భారత్‌కు చెందిన సింధూ నదిని ముక్కలు చేసి మరోసారి విభజించారన్నారు. దీనివల్ల దేశంలో వ్యవసాయానికి గణనీయమైన నష్టం వాటిల్లిందన్నారు. కొంత కాలానికి పాకిస్థాన్‌తో తాను చేసుకున్న సింధూ నది ఒప్పందం వల్ల 80 శాతం నీరు ఆ దేశానికి వెళ్లాయని.. భారత్‌కు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదనే విషయాన్ని నెహ్రూనే స్వయంగా అంగీకరించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతిరేకి అనే దానికి ఆయన తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమన్నారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టాకే వారి అభివృద్ధి మొదలయ్యిందని..ఎన్డీఏ పాలనలో దేశం మూడో ఆర్థిక శక్తిగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందన్నారు.

# ఓర్వలేకే రాజధానిపై వైకాపా దుష్ప్రచారం: మంత్రి వంగలపూడి అనిత

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 19)

ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపా నేతల్లో మార్పు రాలేదని ఏపీ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత




మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. "అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ -మిగతా 2లో

# విష ప్రచారాలు ఆపాలి: జగన్‌కు మంత్రి నారాయణ సూచన

**అమరావతి మునిగిపోతోందన్న విష ప్రచారాలను ఆపాలన్న నారాయణ**

**కొండవీటి వాగుకు మట్టి అడ్డంగా వదిలేయడమే ప్రస్తుత పరిస్థితికి కాణమని వెల్లడి**

**ఇలాగే చేస్తే ఉన్న 11 సీట్లు కూడా వైసీపీకి దక్కవని హెచ్చరిక**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 19)

రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని రాష్ట్ర మంత్రి నారాయణ హితవు పలికారు. అమరావతి మునిగిపోతోందంటూ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా



ఖండించిన ఆయన, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడవద్దని సూచించారు. కొండవీటి వాగు పరిసరాల్లో నీరు నిలిచిపోయిన నీరుకొండ ప్రాంతాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి, సమస్యకు గల కారణాలను మీడియాకు వివరించారు.పశ్చిమ బైపాస్ రహదారిపై వంతెన -మిగతా 2లో

# విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 19)

ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయస్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈమేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన చేశారు. ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధికార పక్షం విజ్ఞప్తి చేసిన సమయంలోనే విపక్ష పార్టీలు తమ అభ్యర్థిని ప్రకటించాయి.

" దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్ రెడ్డి ఒకరు. ఆంధ్రప్రదేశ్, గువాహటి హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టులో సేవలందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి. ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని ఇండియా కూటమిలోని పార్టీలన్నీ ఓ అభిప్రాయానికి వచ్చి ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి" అని ఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ ఒకే పేరును అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమన్నారు.

**ఉస్మానియా వర్సిటీ నుంచి..** జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకులమైలారం. 1946 జులైలో జన్మించిన ఆయన 1971లో ఉస్మానియా -మిగతా 2లో

# 'ఇది యాపారం' అమెరికా గురి ఒకరిపై.. గుచ్చుకొనేది ఇంకొకరికి..



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 19)

"అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది. మేము పోటీపడుతున్న ప్రతి రంగంలో వారు అడ్డుపుల్లలు వేస్తున్నారు" అని భారత వాణిజ్య మంత్రి పేర్కొన్నారు. ఈ ఆరోపణ ఇప్పటిది కాదు. దాదాపు 35 ఏళ్ల క్రితం నాటి రాజీవ్ గాంధీ ప్రభుత్వంలోని వాణిజ్య మంత్రి దినేష్ సింగ్ చేసిన ప్రకటన. 1989లో భారత్‌పై అమెరికా ప్రభుత్వం 'సూపర్ 301' చర్యలపై స్పందన..!

ఇప్పటి చైనా వలే 1980ల చివర్లో అమెరికా ఆర్థిక వ్యవస్థతో జపాన్ తీవ్ర స్థాయిలో పోటీపడింది. దానిని లక్ష్యంగా చేసుకొని అమెరికాచేపట్టిన చర్యలకు చివర్లో భారత్ బాధిత దేశంగా మారింది. ఇక 2025లో చైనాను టార్గెట్ చేసుకొని ట్రంప్ సర్కారు వాణిజ్య యుద్ధం మొదలుపెట్టింది. వాషింగ్టన్ నుంచి తయారీ రంగాన్ని బీజింగ్ లాగేసుకోవడంతోనే ఈ చర్యలు అని పేర్కొనడం అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు అగ్రరాజ్యం అసలు విషయాన్ని పక్కనపెట్టి భారత్‌పై చర్యలకు నడుం బిగించడం విడ్డూరంగా ఉంది. భారీగా వాణిజ్య మిగులు సాధించిన చైనాకు మినహాయింపులు ఇస్తూ.. భారత్‌తో వాణిజ్య చర్చలను నిలిపివేసింది. నవంబర్ 10 వరకు బీజింగ్‌కు పన్నుల నుంచి ఊరట కల్పించింది. చైనాపై ఆంక్షలు విధిస్తే అంతర్జాతీయ చమురు రేట్లు పెరుగుతాయంటూ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొనడం మరీ విడ్డూరంగా ఉంది. అమెరికా చర్యలపై ఆ దేశ మాజీ ఎన్ఎస్ఏ జాన్ బోల్టన్ స్పందిస్తూ "చైనా విషయంలో ఉదారంగా ఉండటం.. భారత్‌పై కఠిన వైఖరిని ట్రంప్ అవలంభిస్తున్నారు. రష్యా, చైనా నుంచి భారత్‌ను దూరం చేయడానికి ఏళ్ల తరబడి అమెరికన్లు పడిన శ్రమ వృథాగా మారింది" అని వ్యాఖ్యానించారు.

**భారత్ సంబంధాలను నాడు దెబ్బతీసిన సూపర్ 301?**

1980ల్లో జపాన్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. దీనికి వాణిజ్యంలో అమెరికా ప్రధాన ప్రత్యర్థి. టెక్నాలజీ విషయంలో రెండు దేశాలు సహకరించుకొంటున్నా.. వాణిజ్యం విషయంలో మాత్రం విపరీతమైన పోటీ ఉండేది. అమెరికాతో వాణిజ్యంలో జపాన్‌కు బిలియన్ల కొద్దీ మిగులు ఉండేది. అప్పట్లో అమెరికా పత్రికలు దీనిని తరచూ ఎద్దేవా చేసేవి. -మిగతా 2లో

# సరిహద్దులో పరిస్థితులు మెరుగుపడ్డాయ్ - అజిత్ డోభాల్



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 19)

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఈ నెలలో చైనాలో పర్యటించనున్నట్లు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ వెల్లడించారు. భారత పర్యటనలో ఉన్న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో భేటీ సందర్భంగా డోభాల్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. తియాంజిన్ నగరంలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో -మిగతా 2లో

# కాంగ్రెస్‌ను అభాసుపాల్జేయాలని ఆ రెండు పార్టీల కుట్ర మహేశ్ కుమార్ గౌడ్


2

వెలుగు

ePaper
www.shanmukhavelugu.com

2 | 20.08.25 బుధవారం

# పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే

పీ4 కార్యక్రమం కింద దత్తత తీసుకోవడం స్వచ్ఛందమే. దీనిలో ఎలాంటి ఒత్తిడి లేదు. 15లక్షల టార్గెట్‌ను త్వరలోనే చేరుకుంటాం." అని సీఎం అన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు సౌదీ అరేబియాకు చెందిన పలువురు తెలుగువాళ్లు ముందుకొచ్చారు. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు చంద్రబాబు తెలిపారు. దత్తతకు సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు ఆయన అందజేశారు.

## ఓర్వలేకే రాజధానిపై వైకాపా దుష్ప్రచారం: మంత్రి వంగలపూడి అనిత

సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలి.

ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు పరిశీలిస్తాం. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధం. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసు" అని హోం మంత్రి అన్నారు.

## విష ప్రచారాలు ఆపాలి: జగన్‌కు మంత్రి నారాయణ సూచన

నిర్మాణ సమయంలో తొలగించిన మట్టిని వాగు ప్రవాహానికి అడ్డంగా వదిలేయడమే ప్రస్తుత పరిస్థితికి కారణమని మంత్రి స్పష్టం చేశారు. "నిర్మాణ పనులు జరిగేటప్పుడు వర్షం పడితే గుంతల్లోకి నీళ్లు చేరడం సహజం. అంతమాత్రానికే ఐకానిక్ భవనాలు మునిగిపోయాయని ప్రచారం చేయడం సరికాదు" అని అన్నారు.

కేవలం రెండు గ్రామాల పరిధిలోని పొలాల్లోకి మాత్రమే నీరు చేరిందని, మిగిలిన గ్రామాల్లో వర్షం పడిన కొద్ది గంటల్లోనే నీరు వెళ్లిపోయిందని తెలిపారు. కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకంగా ఉన్న మట్టిని తక్షణమే తొలగించాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు.

వైసీపీ నేతలు ఇలాగే విష ప్రచారాలు కొనసాగిస్తే, వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు గెలిచిన 11 స్థానాలు కూడా దక్కవని నారాయణ హెచ్చరించారు. "రాజధాని మునిగిపోతుందని ఆరోపించే వారు ఇక్కడికి వచ్చి వాస్తవ పరిస్థితిని చూడాలి. నోటికి వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు సహించరు" అని ఆయన తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

మొదటి పేజీ తరువాయి

## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

యూనివర్సిటీలో లా పూర్తి చేశారు. అనంతరం అదే ఏడాది డిసెంబర్ 27న బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గువాహటి హైకోర్టు సీజేగా పని చేశారు. 2007–11 మధ్య సుప్రీంకోర్టు జడ్జిగాను సేవలందించిన ఆయన.. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించారు. వ్యక్తిగత కారణాలతో ఏడు నెలల్లోనే ఆ పదవికి రాజీనామా చేశారు.

మరోవైపు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ప్రకటించిన ఎన్డీయే.. ఆ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేసి మద్దతు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అంతకుముందు భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. తాజాగా విపక్షాలు కూడా అభ్యర్థిని ప్రకటించడంతో రాధాకృష్ణన్, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిల మధ్య పోటీ అనివార్యమైంది.

## 'ఇది యాపారం' అమెరికా గురి ఒకరిపై.. గుచ్చుకొనేది ఇంకొకరికి..

**అమెరికాలో 6,000 మందికి విద్యార్థి వీసాలు రద్దు..!**

1981లో రోనాల్డ్ రీగన్ అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టాక.. వాణిజ్య లోటు తగ్గించుకోవడానికి జపాన్ ఆర్థిక వ్యవస్థను తెరవాలని అమెరికా ఒత్తిడి తీసుకురావడం మొదలుపెట్టింది. కానీ, 1988లో జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్ హయంలో కఠిన చర్యలు చేపట్టింది. ఆ దేశం ఓమ్ని బస్ ట్రేడ్ అండ్ కాంపిటేటీవ్‌నెస్ యాక్ట్, 1974 అమెరికా ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301 సవరణలను తీసుకొచ్చింది. అసమంజస వాణిజ్య విధానాలు చేస్తున్న దేశాలను గుర్తించి వాణిజ్య ఆంక్షలు విధించింది. సెక్షన్ 301ను 'సూపర్ 301'గా పిలవడం మొదలుపెట్టారు. మొదట్లో జపాన్ దీని లక్ష్యంగా మారింది. అప్పట్లో పారిశ్రామిక వేత్త అయిన డొనాల్డ్ ట్రంప్ కూడా జపాన్ అమెరికన్ల రక్తం పీల్చేస్తోందని విమర్శించినట్లు 2019లో సీఎన్‌ఎన్ పేర్కొంది.

**ఆ తర్వాత భారత్‌పై గురిపెట్టి..**

1989 మే నెలలో సూపర్ 301 దేశాల జాబితాను అమెరికా విడుదల చేసింది. దీనిలోని 8 దేశాల్లో జపాన్, బ్రెజిల్, భారత్ ఉన్నాయి. అప్పట్లో అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు కేవలం 690 మిలియన్ డాలర్లు మాత్రమే మిగిలేవి. ఇక జపాన్‌కు బిలియన్ల డాలర్ల లబ్ధి ఉండేది. ఆ తర్వాత రాజీవ్ ప్రభుత్వం అధికారం కోల్పోయి వీపీ సింగ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఆయన కూడా రాజీవ్ వలే అమెరికా ఒత్తిడికి తలొగ్గలేదు. భారత్‌కు అత్యాధునిక టెక్నాలజీ రాకుండా, ఎగుమతులను నిలిపివేయడంతో వాణిజ్య యుద్ధానికి తెరతీసింది. భారత్ బీమా రంగంలోకి అమెరికా కంపెనీలకు అనుమతి, సినీరంగం, హోం వీడియోస్ మార్కెట్లో అవకాశాలు, అగ్రరాజ్య కంపెనీలు ఇక్కడ సంస్థల్లో 50శాతం కంటే వాటాలను కొనుగోలు చేయడానికి అవకాశం వంటివి కీలక డిమాండ్లుగా ఉన్నాయి. భారత్ మాత్రం చాలా సహనంగా ఓపిక పట్టింది.

**పరిస్థితి ఎలా మారిందంటే..**

అమెరికాలోని ఓ చట్టం కారణంగా భారత్‌పై ఆంక్షల్లో జాప్యం జరిగింది. అప్పట్లో ఏ దేశంపైన అయినా చర్యలు చేపట్టాలంటే యూఎస్‌టీఆర్ దర్యాప్తు చేపట్టి.. సదరు దేశం వల్ల అమెరికా కంపెనీలు ఎంత నష్టపోతున్నాయో గుర్తించాలి. దీని వల్ల కొంత జాప్యం చోటు చేసుకొంది. 1990 ఏప్రిల్‌లో చర్చల కారణంగా సూపర్ 301 జాబితా నుంచి జపాన్, బ్రెజిల్‌ను తప్పించారు. భారత్ మాత్రం కొంతకాలం కొనసాగింది. అయితే భారత్‌పై చర్యలు మాత్రం తీసుకోలేదు. ఆ తర్వాత పీవీ నరసింహారావు ప్రభుత్వం భారతలో ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చింది. దీంతో మన మార్కెట్లు తెరుచుకోవడంతో భారత్ తప్పించుకొంది.

అమెరికా హఠాత్తుగా సంబంధం లేని దేశాలపై చర్యలకు తెగబడుతుందనడానికి సూపర్ 301 ఓ బలమైన ఉదాహరణగా నిలిచింది. నాడు జపాన్ కోసం నేడు చైనా కోసం మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో చివరికి భారత్ లక్ష్యంగా మారింది.

## సరిహద్దులో పరిస్థితులు మెరుగుపడ్డాయ్ – అజిత్ డోభాల్

ప్రధాని మోదీ పాల్గొననున్నారని చెప్పారు.

**పరిస్థితులు మెరుగుపడ్డాయ్..**

చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీతో 24వ ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు దిల్లీలో జరిగాయి. ఈ సందర్భంగా అజిత్ డోభాల్ మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిది నెలల్లో సరిహద్దులో పరిస్థితులు మెరుగుపడ్డాయని, ప్రస్తుతం అక్కడ ప్రశాంత వాతావరణం కొనసాగుతుందన్నారు. తాజా ద్వైపాక్షిక చర్చలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్న ఆయన.. ఇరు దేశాధినేతలు కజాన్‌లో భేటీ కావడం ఉద్రిక్తతలను తగ్గించిందన్నారు. చైనాలో జరిగే ఎస్‌సీవో సదస్సుకు ప్రధాని మోదీ హాజరవుతున్నారని అధికారికంగా ప్రకటించారు.

వాంగ్ యీ మాట్లాడుతూ.."కొన్ని ఏళ్లుగా మనం ఎదుర్కొంటున్న సవాళ్లు మన ప్రయోజనాలకు అనుగుణంగా లేవు. మోదీ, జిన్‌పింగ్‌లు కజాన్‌లో భేటీ కావడం, ఆ తర్వాత సరిహద్దులోనూ పరిస్థితులు స్థిరంగా ఉండటం సంతోషకరమైన విషయం. ఎస్–సీవో సదస్సుకు ప్రధాని మోదీ రాకను స్వాగతిస్తున్నాం. భారత్–చైనాల మధ్య ఆరోగ్యకరమైన సంబంధాలు దీర్ఘకాలిక ప్రయోజనాలకు దోహదం చేస్తాయని చరిత్ర, వాస్తవికత రుజువు చేస్తోంది" అని చెప్పారు.

## కాంగ్రెస్‌ను అభాసుపాల్జేయాలని ఆ రెండు పార్టీల కుట్ర మహేశ్ కుమార్ గౌడ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 19)

రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మీద అక్కసుతో రాష్ట్రానికి రావాల్సిన వాటా ఇవ్వట్లేదని ఆరోపించారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని విమర్శించారు.

" కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదు. భాజపా, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయి. కాంగ్రెస్‌ను అభాసుపాల్జేయాలని కుట్ర చేస్తున్నాయి. ఇప్పటికే యూరియా కోసం సీఎం రేవంత్, మంత్రి తుమ్మల కేంద్రానికి లేఖ రాశారు. రైతులు ఆందోళన చెందవద్దు" అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

## ఓక్లాండ్ విశ్వవిద్యాలయంతో క్విజ్ ఒప్పందం

**అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించే దిశగా అడుగులు**

**విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)

విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, గ్లోబల్ స్థాయిలో అధునాత విద్యను అందించే విధంగా క్విస్ మరో మైలు రాయిని చేరుకుంది. అమెరికాలోని మిచిగాన్‌లో ప్రముఖ ఓక్లాండ్ విశ్వవిద్యాలయం, క్విస్ విద్యాసంస్థల మధ్య అవగాహన ఒప్పందం జరిగినట్లు యాజమాన్యం తెలియజేసింది. ఈ మేరకు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఓక్లాండ్ విశ్వవిద్యాలయంలోని డెసిషన్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ విభాగం చైర్ ప్రొఫెసర్ డాక్టర్ విజయన్ సుగుమారన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. క్విస్‌కి చెందిన విద్యార్థులు ఓక్లాండ్‌లో జరిగే ఆర్టికల్ ప్రోగ్రామ్‌లో, ముఖ్యంగా బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో ప్రోగ్రామ్ లో పాల్గొనేందుకు ఉపయోగపడుతుంది. ఏటా దాదాపు 20 మంది గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఈ ప్రోగ్రామ్ లో పాల్గొనవచ్చు. దీని ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి కోర్సులు, సర్టిఫికెట్లు రావడమే కాకుండా గ్లోబల్‌గా కూడా గుర్తింపు లభించనుంది. ఇలాంటి ఒప్పందాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి అన్నారు. విద్యార్థులకు అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో క్విస్ విద్యాసంస్థలు ఎప్పుడు ఉంటాయని ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి హనుమంతరావు అన్నారు. ఈ ఎంవోయూ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ ప్రొఫెసర్ జాఫర్ పాల్గొన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోకరమైన ఎంవోయూ ఇది అని ఆయన అభిప్రాయపడ్డారు.

## అర్హులైన వారికి న్యాయ సేవలు అందించేందుకు లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)






అర్హులైన వారికి న్యాయ సేవలు మరింత చేరువ చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి సూచనల ప్రకారం మంగళవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి అన్నారు. మంగళవారం లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పదవి విరమణ చేసిన సైనికులు మరియు సైనిక అధికారులు ఏదైనా న్యాయపరమైన సమస్య ఎదురైనప్పుడు లీగల్ ఎయిడ్ క్లినిక్‌లో ఉన్న న్యాయవాదిని మరియు న్యాయ సేవా సహాయకులను సంప్రదించి సమస్య ను పరిష్కరించుకోవాలని అన్నారు. జిల్లా న్యాయ సేవధికార సంస్థ వారి ఉచిత న్యాయ సహాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అర్హులైన వారు ఉచితంగా న్యాయవాది నియమించుకొని న్యాయస్థానాలలో కేసును నడిపించుకోవచ్చని తెలిపారు. ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ లో సభ్యులుగా న్యాయవాది ధనలక్ష్మి మరియు న్యాయ సేవా సహాయకులు పెంటల శ్రీనివాసరావు ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి పద్మావతి, చీఫ్ లీగల్ ఐడి డిఫెన్స్ కౌన్సిల్ జి రవిశంకర్, సీనియర్ న్యాయవాదులు సరళ, లక్ష్మీ కుమారి, శ్రీనివాసరావు, సుబ్బారావు, వీర రాఘవులు, ఈశ్వరరావు, గ్రేస్ కుమారి, న్యాయ సేవ సహాయకులు ఆంజనేయులు, సతీష్ పాల్గొన్నారు.

## తలమల్ల, ఉప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 19)

మండలంలోని తలమల్ల, ఉప్పలపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా గత రెండు సంవత్సరాల నుండి వరి పంటలో ఉల్లికోడు తీవ్రత వరిలో ఎక్కువగా ఉందని రైతులు తెలియజేయడం జరిగింది దానికి సంబంధించినటువంటి నివారణ చర్యలో భాగంగా ఒక ఎకరానికి కార్బోఫ్యూరడాన్ 3జి గుళికలు ను 10 కేజీలు చొప్పున వాడి ఆ పురుగునివారించుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి పొదిలి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సాగులో ఉన్నటువంటి అన్ని పంటలకు సంబంధించినటువంటి ఈ పంట నమోదు చేయించుకోవాలని రైతును కోరడం జరిగింది. అదేవిధంగా కౌలుకి సాగు చేసుకునే ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రం కార్డ్స్ తీసుకోవాలని తెలియచేసారు. ఈ పంట సాగు హక్కు పత్రాలను గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందాలని, కౌలు కార్డు ఉపయోగాలు,ఈ పంట నమోదు, అతివృష్టి అనావృష్టి సమయాలలో పంట నష్టపరిహారం ఇన్సూరెన్, అదేవిధంగా పం పండించిన పంటలను మద్దతు ధర కి అమ్ముకోవడానికి, సబ్సిడీ ద్వారా విత్తనాలు పొందడానికి ఈ పంట సాగు హక్కు పత్రాలుపత్రం ఉపయోగపడుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.






షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# వైసిపి పార్టీ బురద రాజకీయాలు మానుకోవాలి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 19)**

వైసీపీ పార్టీ బురద రాజకీయాలు మానుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జవహర్ నగర్‌లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు ఇప్పటికైనా ప్రభుత్వం పై బురద చల్లటం మానుకోవాలని, రెండు నెలల క్రితం ఇదే వైసిపి నాయకులు తల్లికి వందనం పథకం అమలు చేయలేదని నాన యాగి చేశారని, రాష్ట్ర ప్రభుత్వం అప్పుల ఊబిలో ఉన్న కూడా తన అపార అనుభవంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఎంతమంది విద్యార్థులు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం అమలు చేశారన్నారు. దాని తర్వాత అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయలేదని బురద చల్లాలని ప్రయత్నం చేశారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతులు సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. ఎప్పుడు బురద చల్లటమే పనిగా ఉన్న వైసిపి ఇప్పుడు రాజధాని అమరావతిలో పడవలు తిరుగుతున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాజధాని అమరావతిలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇంట్లో పడవలు తిరుగుతున్నాయా అని ప్రశ్నించారు. ఎప్పుడు శాపాలతో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా భ్రష్టు పట్టించిన వైసిపి నాయకులు ఇప్పుడు రాష్ట్రం గురించి ఆలోచించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. 75 ఏళ్ల యువకుడు చంద్రబాబు నాయుడు అని, ఇప్పటికీ ప్రతి రోజు 18 గంటలు రాష్ట్రం కోసం ప్రజల కోసం అనునిత్యం పనిచేస్తూ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ గురించి నిత్యం కష్టపడటమే తమ నాయకుని పని అని అన్నారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని బురద రాజకీయాలు మానుకోవాలని వైసిపి నాయకులకు హితవు పలికారు.

అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మార్కాపురం పట్టణ, మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ నెల 25వ తేదీన సాయంత్రం 4 గంటలకు మార్కాపురం మార్కెట్ యార్డ్ ఆవరణలో మార్కాపురం ఏఎంసి చైర్మన్‌గా మాలపాటి వెంకటరెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవానికి మార్కాపురం పట్టణ, మార్కాపురం, తర్లపాడు మండలాల నాయకులు, కార్యకర్తలు భారీగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో మార్కాపురం ఏఎంసి చైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జున, మార్కాపురం మాజీ ఏఎంసి ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

## పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

### సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)**

ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి జాయింట్ కలెక్టర్లకు సూచించారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం ఉదయం పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, కాస్ట్ సుమోటో డ్రైవ్, జాయింట్ ఎల్‌పీఎం, అటవీ భూముల సమస్యలకు పరిష్కారం, అన్నదాత సుఖీభవ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాజముద్రతో తయారు చేసిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో చేపట్టిన రీ సర్వే ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా

4

# ఎరువుల సరఫరాలో పొరపాట్లకు తావివ్వవద్దు

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)**

ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా, రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో సరఫరా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా వ్యవసాయ, దాని అనుబంధ శాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల పురోగతిపై, తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా, రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో సరఫరా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధిరేటే లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళికలను



రూపొందించుకొని అందుకనుగుణంగా లక్ష్య సాధనకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతుకు ఖర్చు తగ్గించి, ఉత్పత్తి పెంచేలా తదనుగుణంగా అధిక ఆదాయం పొందేలా వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం

4

# యూరియాను ఇతర అవసరాలకు ఉపయోగించకుండా దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)**

జిల్లాకు కేటాయించిన యూరియాను వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు ఉపయోగించకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. మంగళవారం ఒంగోలులోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో యూరియా వినియోగం పై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యూరియా వినియోగంపై డిఎస్ఓ, ఇండస్ట్రీస్, లేబర్, ఎక్సైజ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, డిటిసి, విజిలెన్స్ అండ్ ఫోర్స్మెంట్, పోలీస్, అగ్రికల్చర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా వ్యవసాయానికి కాకుండా వేరేదానికి ఉపయోగించారా అనేది కనిపెట్టాలని, ఇందుకు సంబంధించి ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా తనిఖీలు నిర్వహించి సమగ్ర నివేదిక అందించాలన్నారు. పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసుకుని ఎడి.బి.ఎల్.యు యూనిట్లను తనిఖీలు చేయాలన్నారు. పరిశ్రమ, కార్మిక విభాగాలు మరియు కాలుష్య బోర్డుతో (తరువాయి 4లో...)



# నేటి నుంచి న్యాయస్థానాలలో పోస్టుల భర్తీకి పరీక్షలు

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ భారతి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)**

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల ప్రకారం వివిధ న్యాయస్థానాలలో ఖాళీగా ఉన్న స్టెనోగ్రాఫర్లు, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, ఫీల్డు అసిస్టెంట్లు, ఎగ్జామినర్లు, కాపీయిస్టులు, డ్రైవర్లు, రికార్డు అసిస్టెంట్లు, ప్రాసెస్ సర్వర్లు, ఆఫీసు సబార్డినేట్ల పోస్టుల భర్తీకి పరీక్షల నిర్వహణ బుధవారం నుంచి ప్రారంభం అవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. భారతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 24వ తేదీ వరకు జరుగుతాయి. పరీక్షలను పూర్తిగా, పారదర్శకంగా నిర్వహించేందుకుగాను జిల్లాలోని ఒంగోలులో నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సొసైటీ యాక్షన్ ఇండియా (మామిడిపాలెం). "బ్రిలియంట్ కంప్యూటర్స్ (భాగ్యనగర్– కేబీ రెస్టారెంట్ ఎదురుగా), రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్(వల్లూరు), కృష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (మార్కాపురం), డాక్టర్ శామ్యూల్ జార్జి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (మార్కాపురం)లను ఎంపికచేశారు. కంప్యూటర్ ఆధారితంగా నిర్వహించే ఈ పరీక్షలు 3 షిఫ్టులలో జరుగుతాయి. మొదటి షిఫ్ట్ ఉదయం 9గంటలనుంచి 10.30 గంటలవరకు, రెండవ షిఫ్టు మధ్యాహ్నం 12.30గంటల నుంచి 2గంటలవరకు, మూడవ షిఫ్టు సాయంత్రం 4 నుంచి 5.30గంటల వరకు నిర్వహిస్తారు. పరీక్ష ప్రారంభానికి పావుగంట ముందు వరకే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తారు. ఆ తరువాత ఎట్టి పరిస్థితులలోను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు. ఉమ్మడి ప్రకాశం జిల్లావ్యాప్తంగా 6948 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అధికారిక వెబ్సైట్లో అభ్యర్థులు తమతమ హాల్ టిక్కెట్లను డౌన్లోడ్ చేసుకునేలా అవకాశం కల్పించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ వెంట హాల్టిక్కెట్ తోపాటు అందులో సూచించిన ఫోటో గుర్తింపు కార్డు తీసుకువెళ్ళాల్సి ఉంటుంది. స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, కాపీయిస్టులు, డ్రైవర్లు, టైపిస్టులు వారి వారి విభాగాలకు నిర్వహించిన పరీక్షలలో విజయవంతమైన వారిని స్కిల్ టెస్టుకు పిలుస్తారు. అంతే తప్ప ఏ ఒక్క విభాగానికి ఇంటర్వ్యూ ఉండదు. పరీక్షలు పూర్తిగా మెరిట్ ఆధారితంగా జరుగుతాయి. పుకార్లను నమ్మవద్దు. ఉద్యోగం కోసం ఎటువంటి వారికి కూడా డబ్బులు చెల్లించడం, ప్రలోభాలకు గురికారాదు. హాల్ టికెట్ల డౌన్లోడ్లో ఏవైనా సాంకేతికపరమైన లోపాలు ఉంటే –సహాయం కోసం 08632372752కి కాల్ చేయగలరు. లేదా మెయిల్ ఐడిని సంప్రదించవచ్చన్నారు. శాంతియుత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ భారతి పిలుపునిచ్చారు.

## కలెక్టర్‌కి వినతిపత్రం అందజేత

**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 19)**

రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జిల్లా అధికారులు, రాష్ట్ర అధికారుల నిర్లక్ష్యంతో మరియు ముందస్తు ప్రణాళికలు సరిగ్గా లేక పోవడం వలన ఎస్సీ బాల, బాలికలకు సీట్లు వేలాదిగా మిగినవి. ఒక్క ప్రకాశం జిల్లాలోనే 396 సీట్లు మిగిలినవి. పేద దళిత పిల్లలకు అధికారుల నిర్లక్ష్యం వలన చదువు దూరం అవుతుంది. తగిన చర్యలు లేనికారణంగా జూన్ నెలలో బాలబాలికలు మరియు వారి తల్లిదండ్రులు 5వ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు సీట్లు కొరకు అన్ని జిల్లాలలో గురుకుల పాఠశాలల చుట్టూ తిరిగిన ప్రిన్సిపల్స్ సీట్లు లేవు, పైగా మా చేతిలో ఏమి లేదు, అంతా రాష్ట్ర అధికారులు, కార్యదర్శి సెలెక్ట్ చేయాలి అని వారిని వెనక్కి పంపడం జరుగుతుందన్నారు. ఆ సమయానికి పిల్లలు అడ్మిషన్స్ టైమ్ అయిపోతుందని ఎక్కడో ఒక చోట చేరటం లేదా, శక్తి లేని పేద పిల్లల తల్లిదండ్రులు చదువుమాన్పించడం జరుగుతుంది. ఇది చాలా అన్యాయం. కనుక కనీసం వచ్చే విద్యా సంవత్సరంలో అయిన ముందుగా సాంఘీక సంక్షేమ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మరియు జిల్లాల అధికారులు ముందుగా ప్రణాళికలు సిద్ధం చేసి జిల్లా అధికారులకు, ఆ పాఠశాలల ప్రిన్సిపల్స్, అధికారులు ఇచ్చి ప్రతి జిల్లాకు సీట్లు మిగలకుండా ఎస్సీ బాల బాలికలకు సరియైన న్యాయం చేయాలని మా రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు.

## ఫోటోగ్రాఫర్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 19)**

ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా మార్కాపురం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం స్థానిక గడియార స్తంభం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మార్కాపురం సిఐ సుబ్బారావు , ఎస్సైలు సైదుబాబు, రాజమోహన్, అంకమరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఒక క్షణం జరిగిన సంఘటన చిరకాలం గుర్తుండాలంటే అది ఫోటోతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఫోటోగ్రాఫర్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ దొంత వెంకటేశ్వర్లు గౌడ్, గడ్డం నాగరాజు, బాబి, శివమణి, నారాయణరెడ్డి, గూటూరి సురేష్ కుమార్, శ్రీకాంత్, పుల్లారావు, శివ , హరి, శ్రీనివాస్ రెడ్డి, బద్రి, హిమామ, వెంకీ, చెన్నయ్య, రమేష్ పవన్, దిగి పర్తి రమేష్ భారీ సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## పాఠశాలలకు క్లీనింగ్ కెమికల్స్ పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 19)**

కంభం పాఠశాలల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రధాన్యతనిస్తూ క్లీనింగ్ కెమికల్స్ పంపిణీ చేస్తున్నట్లు ఎంఈవో అబ్దుల్ సత్తార్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ పరిధిలోని అన్ని పాఠశాలలకు టాయిలెట్ క్లీనింగ్,ఫ్లోర్ క్లీనింగ్, ఎయిర్ ఫ్రెషనర్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాలకు అవసరమైన క్లీనింగ్ కెమికల్స్ అందిస్తున్నామని, పాఠశాలల్లో పారిశుధ్య అవసరాలకు కెమికల్స్ వినియోగిస్తూ సద్వినియోగం చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరనారాయణ, సుబ్రహ్మణ్యం, రవి కిషోర్ రెడ్డి, గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల సరఫరాలో పొరపాట్లకు తావివ్వవద్దు


అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యం మేరకు కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఏ పంట ను, ఏ ఏ ప్రాంతంలో ప్రోత్సహించవచ్చునో సమగ్రంగా పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. నానో యూరియా వినియోగం పెరిగేలా రైతులను ప్రోత్సహించేలా క్షేత్ర స్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. తొలుత ఉద్యాన శాఖ ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, జిల్లాలో ఉద్యాన పంటల అభివృద్ధికి మంచి అవకాశం ఉందని, అందుకనుగుణంగా ఉద్యాన శాఖ అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రోటెన్షియల్ ఏరియాను గుర్తించి ఉద్యాన పంటల అభివృద్ధి పై రైతులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి కి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా ప్రణాళికలు రూపొందించి అందుకనుగుణంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్, పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పశుగ్రాసం పంపిణీ, పశు భీమా లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు జిల్లా లో మత్స్య పరిశ్రమ అభివృద్ధి కి చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబం రిజిస్టర్ అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు వారి సంక్షేమానికి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 250 ఎకరాల్లో మల్బరీ ప్లాంటేషన్ చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించడమైనదని జిల్లా సెరికల్చర్ అధికారి, జిల్లా కల్లెకర్ కు వివరించారు. జిల్లా లో పట్టుపరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టడంతో పాటు నిర్దేశించిన లక్ష్యం సాధించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, సెరికల్చర్ అధికారులను ఆదేశించారు. జిల్లా లో సుక్ష్మ సేద్యం విధానాన్ని మరింతగా ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవడంతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, పశుసంవర్ధక శాఖ జెడి రవి కుమార్, మత్స్య శాఖ జెడి శ్రీనివాస రావు, పకృతి వ్యవసాయ అధికారి సుభాషిని, మార్క్ఫెడ్ అధికారి హరికృష్ణ, జిల్లా సెరికల్చర్ అధికారి సుజయ్, ఎపిఎంఐపి పిడి శ్రీనివాస రావు, వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖల క్షేత్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను ఇతర అవసరాలకు ఉపయోగించకుండా దృష్టి సారించాలి

సమన్వయం చేసుకుని ప్లైవుడ్, రెసిన్ యూనిట్ల తనిఖీలు చేయాలని, పరిశ్రమ, కార్మిక విభాగాలు , కాలుష్య బోర్డుతో సమన్వయం చేసుకుని పెయింట్స్, వార్నిష్ యూనిట్ల తనిఖీలు చేయాలని ఆదేశించారు. సరిహద్దు రాష్ట్రాలకు సబ్సిడీ యూరియాను, ఎరువులను అనధికారికంగా తరలింపును నిరోధించడానికి విజిలెన్స్, రవాణా మరియు పోలీసు శాఖల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంత యూరియా కేటాయించారు, ఎంత పంపిణీ చేశారు, తదితర వివరాలకు సంబంధించిన నివేదిక అందించాలన్నారు. జిల్లాకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో ఏప్రిల్ నుంచి ఆగష్టు నెల వరకు 54,468 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఈ ఏడాది ఏప్రిల్ కు జిల్లా లో 27,111 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో వుండగా, ఇప్పటి వరకు జిల్లాకు 34,051మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఇప్పటి వరకు 30,565 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించగా, ఇంకా జిల్లా లో 30,597 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, డిటిసి సుశీల, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం హరికృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, లేబర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్లకు సూచించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పధకాలకు సంబంధించి, అటవీ భూములకు సంబంధించి జాయింట్ ఎల్‌పీఎం సమస్యలకు పరిష్కారం చూపేలా జాయింట్ కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి సిహెచ్ ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరకుమార్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఏర్పాటుకు 25 మంది పరిశీలకుల నియామకం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)**

ప్రకాశం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ఏపీసీసీ చీఫ్ షర్మిళా రెడ్డి ఆదేశానుసారం ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల 34 మండలాలు, 5 మున్సిపాలిటీ లు, నగర పంచాయతీలు, ఒంగోలు నగరానికి సంబంధించి మొత్తం 40 మండల, పట్టణ, నగర కమిటీలను ఏర్పాటు చేసేందుకు పార్టీలో సీనియర్ నాయకులను, రాష్ట్ర జిల్లా స్థాయి వివిధ పదవుల్లో ఉన్న 25 మందిని పార్టీ పరిశీలకులుగా, అలాగే మరో నలుగురు పార్టీ సీనియర్ నాయకులతో జిల్లాస్థాయి పార్టీ సంస్థ గత ఎన్నికల పర్యవేక్షణ కమిటీ నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 9వ తేదీన చీమకుర్తిలో జరిగిన జిల్లాస్థాయి సమీక్షా సమావేశంలో వీరికిబాధ్యతలు అప్పగించినట్లు సైదా తెలిపారు. ఈ నెల 25వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 7 అసెంబ్లీ నియోజక వర్గల సమన్వయ కర్తలు, మండల, పట్టణ, నగర పార్టీ పరిశీలకులు, అధ్యక్షులు, జిల్లాకు చెందిన వివిధ అనుబంధ విభాగాల రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులతో పార్టీ సమస్తగత ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించనునట్లు సైదా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య

### 4గురు సభ్యులతో జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు
### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా



అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి శ్రీ గణేష్ యాదవ్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు షేక్ మస్తాన్ వలి, ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఇంచార్జ్ గౌతు సత్యేంద్ర బాబు మరియు ఇతర రాష్ట్ర స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని సైదా తెలిపారు. జిల్లాస్థాయి పరివేక్షణ కమిటీలో బొడ్డు సతీష్ (చైర్మన్), సభ్యులుగా షేక్ రసూల్, సుదర్శి రవి, కే కృష్ణ బాబు.

**వివిధ మండలాలకు, పట్టణాలకు, ఒంగోలు నగరానికి పార్టీ పరిశీలకుల జాబితా**

కనిగిరి నియోజకవర్గం షేక్ మహమ్మద్ రఫీ, చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, దాసరి రవి, పిల్లి భాస్కర్ రెడ్డి. గిద్దలూరు నియోజకవర్గం పిల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, చందు నాయక్, సొంటి శ్రీనివాస్‌రెడ్డి. మార్కాపురం నియోజకవర్గం డి బాలకృష్ణారెడ్డి, వేల్పుల రాజశేఖర్, డాక్టర్ మాలకొండయ్య, కొండేపి నియోజకవర్గం పాలంకరెడ్డి, ఉద్దండి మల్లికార్జున, టి సుధీర్ వర్మ, ఒంగోలు నియోజకవర్గం మన్నం ప్రసన్న రాజు, గోరంట్ల కోటేశ్వరరావు, షంషీర్ ఆలీ, పయనం మధు, షేక్ సుభాని. దర్శి నియోజకవర్గం ఇరిగినేని వెంకట నరసయ్య, పాలేటి మహేష్, కాకర్లపూడి వేణు బాబు. యర్రగొండపాలెం నియోజకవర్గం షేక్ రిహానాబాను, షేక్ మహబూబ్ అలీ, షేక్ సుభాని లను నియమించినట్లు ఆయన తెలిపారు.

# టీడీపీ కార్యకర్తలకు కరేడులో 30వ యాక్ట్, 144 సెక్షన్ వర్తించదా..?

### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 19)**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కరేడులో 30వ యాక్ట్ , 144 సెక్షన్ వర్తించదా అని రైతు ఉద్యమ నాయకుడు , 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. మంగళవారం కరేడు గ్రామంలో కొత్త రోడ్డు శంకుస్థాపనకు బయట గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొంటే పోలీసు శాఖ వారు చూస్తూ ఉండటంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. భూములు కోల్పోతున్న రైతులకు అండగా వివిధ పార్టీల నాయకులు గ్రామానికి వస్తుంటే పోలీస్ శాఖ వారు రానివ్వకుండా అడ్డుకుంటూ అక్రమంగా అరెస్టు చేస్తూ నిర్బంధించటం ఎంతవరకు న్యాయమన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఒక న్యాయం, రైతులకు అండగా వస్తున్న పార్టీలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. స్థానిక శాసనసభ్యులు ఉద్దేశపూర్వకంగా శంకుస్థాపనను గ్రామానికి దగ్గరలో చేయటములో ఆంతర్యం ఏమిటో అని అన్నారు. కరేడు రాంప్ వద్ద శంకుస్థాపన చేయవలసి ఉండగా కావాలని గ్రామం పక్కనే శంకుస్థాపన చేయటం అంటే రైతులను రెచ్చగొట్టడం కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధికి రైతుల వ్యతిరేకం కాదు కాబట్టి శాంతియుతంగా శంకుస్థాపన జరిగిందని, దానిని అర్థం చేసుకొని శాసనసభ్యులు రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ వెంటనే ఆపివేయాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## పొదిలిలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 19)**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని పొదిలిలోని సర్ సివి రామన్ బీడీ కాలేజ్ నందు పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఓల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ అయినా ప్రసాద్ స్టూడియో ప్రొప్రైటర్ వై.బాల ప్రసాద్ దుశ్శాలువాతో సన్మానించడమైనది. అనంతరం ఫోటోగ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ యూనియన్ సభ్యులు హాజరయ్యారు.

# వినాయక చవితికి నియమ, నిబంధనలు పాటించాలి

(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 19)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఉత్తర్వుల మేరకు మార్కాపురం డిఎస్పి యు నాగరాజు ఆధ్వర్యంలో కంభం సీఐ కే మల్లికార్జున, కంభం ఎస్ఐ బి నరసింహరావు వినాయకచవితి సందర్భంగా కంభం మండల ప్రజలకు, ఉత్సవ కమిటీ సభ్యులు పాటించవలసిన నియమ, నిబంధనలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

**మట్టితో తయారుచేసే విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

ఎస్ఐ నరసింహారావు పర్యావరణానికి ముప్పు కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో రూపొందించిన విగ్రహాలు కాకుండా సహజసిద్ధంగా మట్టితో తయారు చేసిన విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.

**వినాయక విగ్రహాలు, మండపాల ఏర్పాటు సందర్భంగా పాటించవలసిన నియమాలు**

వినాయక విగ్రహ ప్రతిష్ఠ, పందిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుగా పోలీస్ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. వినాయక విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు, మండపాలు" ఏర్పాటు చేసుకోవడానికి సంబంధిత ఉత్సవ నిర్వహకులు కమిటీగా ఏర్పడి, వారి వివరాలు పోలీస్ స్టేషన్ లో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి అందజేసి అందరూ స్టేషన్ హాజరు అయ్యి సంతకాలు చేసి అనుమతి పొందవలెను. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా పోలీస్ వారికి తెలియజేయాలి. ప్రయివేట్ స్థలాలు, గ్రామా, వార్డు, పంచాయతీ కి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే గ్రామ, వార్డు, పంచాయతీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోని ఆ అనుమతి పత్రం ను పోలీస్ స్టేషన్ లో పోలీస్ వారికి అందచేయవలయును. మండల పరిధిలో ప్రధాన రహదారులకు, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ కు, ప్రజలకు, ఇబ్బంది కలిగే విధంగా విగ్రహాలు పెట్టరాదు. పెద్ద పెద్ద బ్యానర్లు, ఫ్లెక్సీలు, పొలిటికల్‌గా రెచ్చగొట్టే విదంగా ఫ్లెక్సీలు, బానెర్లు పెట్టరాదు. రోడ్డుపైన రాకపోకలకు అంతరాయంగా పెట్టరాదు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించరాదు. అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖల తదితర శాఖల అనుమతి




తప్పనిసరిగా తీసుకుని, వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు, మండపాలు వద్ద అగ్ని మాపక ఉపకరణాలలో భాగంగా ఇసుక మరియు నీటి క్యాన్లను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణ శాఖ సూచన మేరకు మండపాలు దగ్గర విద్యుత్ఘాతాలు జరగటానికి అవకాసం ఉంది కాబట్టి ఉత్సవ నిర్వహకులు బాద్యత వహించి జాగ్రత్త పాటించాలన్నారు. పందిళ్ళు, మండపాలు వద్ద శబ్ధకాలుష్య క్రమబద్ధీకరణ మరియు నియంత్రణ నింబంధనలు పాటిస్తూ ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను ఉపయోగించాలి. రాత్రి 10 గం. తర్వాత ఎటువంటి స్పీకర్స్ ఉపయోగించరాదు. మండపాలు, పందిళ్ళ వద్ద ఉత్సవ నిర్వహకులు విధిగా ఒకరు అయిన ఉండవలయెను. మండపాల వద్ద ఫ్లెక్సీలు గాని ఇతర సామాగ్రి గాని పాడు అయిన యెడల ఉత్సవ నిర్వహకులు బాద్యత వహించాలన్నారు. మండపాలు, పందిళ్ళ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు పొలిటికల్ గ రెచ్చగొట్టే వఖ్యానాలు కాని మరియు ఇతరులను కించపరిచే మాటలు కాని చేయరాదు. మండపాలు/ పందిళ్ళ వద్ద పార్టీలకు సంభదించిన పాటలు గాని మరియు మతపరమైన పాటలు గాని పెట్టరాదు. అల పెట్టిన యెడల పూర్తిగా ఉత్సవ నిర్వహకులు బాద్యత వహిస్తారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో పాటించవలసిన నియమాలు. వినాయక విగ్రహ నిమజ్జన సమయంలో శాంతియుతంగా, ఇతర ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విగ్రహాల ఊరేగింపును చేపట్టాలి. ఆ విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో భారీ లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం, మందుగుండు సామాగ్రిని పేల్చడం చేయరాదు. వినాయక విగ్రహ నిమజ్జన సమయంలో పార్టీలకు సంభదించిన పాటలు గాని, మతపరమైన పాటలు గాని పెట్టరాదు. అల పెట్టిన యెడల ఉత్సవ నిర్వహకులు పైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడును. వినాయక విగ్రహ నిమజ్జన సమయంలో ఆరోజు మసీదు నందు నమాజు సమయంలో పాటలు పెట్టరాదు మరియు మసీదు ల వద్ద గులాములు చల్లరాదు, మతపరమైన పాటలు గాని పెట్టరాదు. అల పెట్టిన యెడల ఉత్సవ నిర్వహకులు పైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడుతుందన్నారు. పందిళ్ళ వద్ద, ఊరేగింపు సమయాలలో, అసభ్యకరమైన డాన్సులు, ఇతర ప్రదర్శనలు నిర్వహించరాదు, పెద్దపెద్ద శబ్దాలు వచ్చే బాక్సులు ఉపయోగించరాదు. ఇవి జరుగకుండా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి.

నిమర్జన ఊరేగింపు సమయంలో శాంతియుతంగా, ఇతర ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రోడ్ కి ఎడమ వైపున మాత్రమే విగ్రహాల ఊరేగింపును చేపట్టాలి. నిమర్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమర్జనకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే నిమజ్జనం చేయాలి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు మరియు కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుంది. వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు లేదా కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటనలో తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు లేదా కమిటీ సభ్యుల పైన ఉంటుందని, కావున వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులే తగిన భద్రతా ఏర్పాట్లు చూసుకోవాలని ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే మాకు తెలియపరచాలని, పైన సూచించిన నియమ నిబంధనలు పాటిస్తూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తీ శ్రద్దలతో, కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని అలాగే పోలీస్ వారికి సహకరించాలని కంభం సీఐ కే మల్లికార్జున, ఎస్ఐ బి నరసింహరావు తెలిపారు.

# ఉల్లాస్-అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)

ఉల్లాస్-అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమం పై ఒంగోలు కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.యస్ హాలులో జిల్లా కలెక్టరు ఎ. తమీమ్ అన్సారియా అద్యక్షతన జిల్లా అధికారుల సమక్షంలో ఎం.పి.డి.ఓ., ఎం.ఇ.ఓ., డి.ఆర్.డి.ఎ-ఎ.పి.యం., డి.డబ్ల్యు.యం.ఎ- ఎ.పి.ఓ., నగరపాలక కమీషనర్లు, సిటీ మిషన్ మేనేజర్లకు జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, ఉల్లాస్- అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమము రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, దీనికి సంబందించి సంబంధిత జిల్లా అధికాలందరూ తమ సహకారం, తోడ్పాటు అందించాలని తమ ప్రసంగంలో కోరారు. 15-59 సం? ల మధ్య నిరక్షరాస్యులైన వయోజనులకు ఉద్దేశించిన సాంకేతికత, వయోజన విద్య అందుబాటులోకి తెచ్చే కార్యక్రమమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో స్వచ్ఛంద బోధకులుగా కనీసం 10వ తరగతి విద్యార్హత గల వారు ఎవరైనా సరే 10 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయవలసి ఉంటుందని చెప్పారు. ఇది స్వచ్ఛందంగా జరిపే కార్యక్రమమని తెలియజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ ( బి. వెంకాయమ్మ మాట్లాడుతూ, నిరక్షరాస్యులైన యస్.హెచ్.జీ మహిళలకు ఉల్లాస్- అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమము ఒక వరమని పేర్కొన్నారు. జెడ్.పి., సి.ఇ.ఓ ఎం.పి.డి.ఓ లకు., డి.ఆర్.డి.ఎ., పి.డి. ఎ.పి.యం లకు, మెప్మా పి.డి. సి.యం.యం., సి.ఓ., ఆర్.పి లకు, డ్వామా పి.డి., ఎ.పి.ఓ లకు, డి.ఇ.ఓ ఎం.ఇ.ఓ లకు ఉల్లాస్-అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమము గ్రామ స్థాయిలో విజయవంతం అగుటకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు బి.జగన్మోహన రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ పర్యవేక్షకులు, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారులు, గణాంక అధికారి, తదితరులు పాల్గొన్నారు.






# భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 19)

భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, ఆగస్టు 23న ఒంగోలులో జరిగే ప్రదర్శనలో, బహిరంగ సభలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం వినుకొండ శివయ్య భవనంలో సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఆగస్టు 23 24 25 తేదీలలో ఒంగోలు నగరంలో సిపిఐ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ప్రారంభ రోజైన ఆగస్టు 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మహాసభలకు విచ్చేయు పార్టీ శ్రేణులు ప్రజా సంఘాలు నగరంలో గొప్ప ర్యాలీని నిర్వహించనున్నాయని ఈ ర్యాలీ అనంతరం గొప్ప బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా, సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కె నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె రామకృష్ణ, రైతు సంఘం జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరావు, కామ్రేడ్ జేవి సత్యనారాయణమూర్తి, తదితర రాష్ట్ర ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. పల్నాడు జిల్లాలోని పార్టీ శ్రేణులు ప్రజాసంఘాలు అభిమానులు అందరూ ఈ ప్రదర్శన బహిరంగ సభలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, మాజీ వైస్ చైర్మన్ సండ్రపాటి సైదా, పట్టణ కార్యదర్శి పఠాన్ లాల్ ఖాన్, ఉలవలపూడి రాము, నాయకులు వూట్ల రామారావు, రాయబారం వందనం, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఎం సుబ్బారావు, షేక్ కిషోర్, సోమవరపు దావీదు, దూపాటి మార్కు, మరియ బాబు, షేక్ మస్తాన్, జెల్లీ వెంకటేశ్వర్లు, దుర్గా, సోడాల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఊరేగింపు విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి

## సీఐ సోమశేఖర్



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 19)

పొన్నలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలలో వినాయక ఊరేగింపు విషయంలో మండపాల వద్ద పాటించవలసిన జాగ్రత్తల గురించి సీఐ సోమశేఖర్ మంగళవారం తగు సూచనలు తెలిపారు. పొన్నలూరు, నాగిరెడ్డి పాలెం, వెంకుపాలెం గ్రామాలను సందర్శించి ఊరేగింపు విషయంలో కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని, హద్దుమీరి ప్రవర్తిస్తే తగు చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అనుక్, గ్రామ పెద్దలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ విద్యుత్తు పై విజిలెన్స్ తనిఖీ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 19)

అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం పొన్నలూరు మండల పరిధిలో 33 బృందాలుగా విస్తృత తనిఖీ చేపట్టి అనేక రకాల కేసులు నమోదు చేయడమే కాకుండా 5 లక్షల రూపాయలు అపరాధ రుసుము వేసినట్లు పర్యవేక్షక ఇంజనీర్ కే. వెంకటేశ్వర్లు తెలిపారు. మీటర్ ఉండి విద్యుత్ చౌర్యనికి పాల్పడుతున్న 21 మందికి రూ.2,68,000లు, అనుమతి కన్నా అధిక కేటగిరిలో విద్యుత్ వాడుకుంటున్న 12 మందికి రూ.1,05,000లు, తక్కువ లోడ్ తీసుకుని ఎక్కువ లోడ్ వాడుతున్న సర్వీసులకు రూ.1,27,000లు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యం పై 9440812358 నంబర్ కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపి ఇ హైమావతి, ఇ ఇ నాగేశ్వరరావు , రాఘవేంద్రరావు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీలలో బి ఆర్ ఆక్స్ ఫర్డ్ సత్తా బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 19)

కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు లోని బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ పాఠశాల విద్యార్థులు ఇటీవల విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో జరిగిన 10వ ఓపెన్ టైక్వాండో జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించారు. జె.రష్మీ, జె.కీర్తన, సుఫియాన్ లు గోల్డ్ మెడల్ సాధించగా.. అఫ్రాన్ సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను నిన్న స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు దేహదారుఢ్యం పెంచే ఇతర విషయాలపై కూడా శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, టైక్వాండో మాస్టర్ సలాం, తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు









(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఆగస్టు 19)

నియోజక వర్గం పరిధిలో గల 6నుండి 17 సంవత్సరాల దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల కోసం స్క్రీనింగ్ సెంటర్లను నియోజక వర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. యర్రగొండపాలెం యంఇఓ ఆంజనేయులు అధ్యక్షతన సమగ్ర శిక్ష కోఆర్డినేటరు నాగేందర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన కార్యక్రమంలో ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వీరికోసం రాష్ట్ర ప్రభుత్వం 6000 వేలు పెన్షన్ ఇవ్వడమే కాకుండా వారి చదువు కోసం ప్రత్యేక పాటశాలలు, భవితా సెంటర్లు, ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించి చదువు చెప్పించడం జరుగుతుంది. ప్రతీ మండలంలో వారం వారం డాక్టర్ల ద్వారా ఫిజియోథెరపీ క్యాంపులు ఏర్పాటు చేసి అవసరమైన శాస్త్ర చికిత్సలు చేయించి ఆదుకుంటుందని తెలిపారు. ఏ స్క్రీనింగ్ కాంప్ ద్వారా సెలెక్టు ఆయన వారికి త్వరలోనే వారికి అవసరమైన వీల్ చైర్లు, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, లాంటి ఉపకరణాలు అందజేస్తామని అందరూ ఆధైర్య పడకుండా చదువులు కొనసాగించాలని, ఏ సమస్య ఉన్నా నా దృష్టి కి తేవాలని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఎరిక్షన్ బాబు ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థి షేక్ షమీర్ భాషాను పూలదండా శాలువాతో సన్మానించి అభినందించారు. షేక్ అర్షియా అజుం అనే విద్యార్థినికి వీల్ ఛైర్ అందజేసి ఆత్మస్థైర్యం నింపారు.

అందరికి ప్రత్యేక ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఏ సహాయం కావాలన్నా ఎల్లప్పుడూ మా ప్రభుత్వం అందుబాటులో వుంటామని , ఎవరూ అధైర్యపడకుండా జీవితంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులంటే ఈ కంప్యూటర్ కాలంలో కూడా చిన్నచూపు వుందనీ , అది తొలగి పోవాలనీ తల్లిదండ్రులు , పాఠశాలలో ఉపాధ్యాయులు వారిని వైకల్యం తో పిలవకుండా వారిలో ధైర్యం పెంపొందించే విధంగా వుండాలనీ , వారిలోగల ప్రత్యేకతలు గుర్తించి వాటిని అభివృద్ధి చెందించే విధంగా కృషిచేయాలనీ పిలుపునిచ్చారు. యంఇఓ ఆంజనేయువలు మాట్లాడుతూ సుమారు 120 మంది నడవలేని, మతిస్థిమితం లేని, చెవిటి, మూగ విద్యార్థులను అలింకో డాక్టర్లు పరీక్షలు జరిపి యం ఆర్ కిట్స్ , సిపి ఛైర్స్ , వీల్ ఛైర్ లు , ట్రై సైకిల్ , చేతికర్రలు మరియు కళ్లద్దాలు లాంటి అవసరమగు ఉపకరణాలు సిఫార్సు చేయటం జరిగిందన్నారు. పాఠశాలలో వుండే విద్యార్థులు కొన్ని ప్రత్యేక సమస్యలతో బాధపడుతుంటారనీ ఉపాధ్యాయులు వారిని గుర్తించి వారి సమస్యలు పరిష్కారానికి కృషిచేయాలనీ , దివ్యాంగ విద్యార్థులను గుర్తించి యూ డైస్ లో నమోదు చేయాలనీ అలా చేయటం వలన వారికి ప్రత్యేక రాయితీలు యిప్పించే అవకాశం వుంటుందన్నారు.ముఖ్యం అతిథిగా ఉన్న ఐఇ కోఆర్డినేటరూ నాగేంద్ర నాయక్ మాట్లాడుతూ టీచర్లు అన్ని పాఠశాలల నుంచి సమాచారం తెప్పించుకునీ అవసరమైతే దివ్యాంగ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి బోధన జరపాల్సి వుంటుందనీ తెలియచేశారు.

ఈ చిన్నారులు శారీరకంగా వైకల్యం కనిపించినా మానసికంగా దృఢంగా ఉంటారని, వారిని చిన్నచూపు చూడకుండా లూయీ బ్రెయిల్ , స్టీఫెన్ హాకింగ్ వంటి వారి జీవిత గాథలు వివరిస్తూ తగు ప్రోత్సాహం అందిస్తే మంచి ఉన్నతస్థితికి చేరుకుంటారని పిలుపునిచ్చారు.అలాగే దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక ఐడిలు కూడా నమోదు చేసినట్లు జిల్లా ఐఇ కో ఆర్డినేటర్ నాగేంద్రనాయక్ తెలిపారు.ఏ పాఠశాలలో అయితే ఇలాంటి దివ్యాంగ విద్యార్థులు వుంటారో వారందరినీ ఆన్ లైన్ లో నమోదు చేయాలనీ ప్రతీ విద్యార్థి సమాచారం జిల్లా లో ఐఇ టీచర్లు ప్రత్యేక అవసరాల విద్యార్థులను నమోదు చేసుకుని వుండాలన్నారు.వారికి సంబంధించిన ట్రాన్స్ పోర్ట్ అలెవెన్స్ ల సమాచారం జిల్లాకు పంపించాలనీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చేకూరి సుబ్బారావు మరియు కూటమి నాయకులు, నియోజకవర్గ పరిధిలోని యంఇఓలు ఆంజనేయులు , మస్తాన్ నాయక్, ఖాశిం, రాజశేఖర్, ఇందిర, స్కూల్ చైర్మన్ రసూల్, అంకారావు, టీచర్లు సాదిక్, చెన్నకేశవులు, సురేష్, నియోజకవర్గ ఐఇఆర్‌పీలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మాదాసు అంకాలమ్మ తిరుణాళ్ల మహోత్సవంలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి





(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 19)

కంభం పట్టణంలోని తెలుగు వీధిలో శ్రీశ్రీశ్రీ మాదాసు అంకాలమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం నిర్వహించిన అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ కిషోర్ గారికి ఆలయ కమిటీ సభ్యులు బెస్తసంఘం నాయకులు పూలమాల శాలువాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కంభం పట్టణ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, బెస్త సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్‌కు ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)

ముండ్లమూరు మండలం పసుపుగల్లు గ్రామానికి చెందిన కీర్తి ఆంజనేయులు (25) ఓల్డ్ గుంటూరు రోడ్డులో పాత నవభారత్ థియేటర్ ఎదురుగా గల ధరణి లాడ్జిలో రూము తీసుకోని, మంగళవారం ఉదయం ఫ్యానుకు ఉరివేసుకుని చనిపోయినట్టు టూ టౌన్ ఎస్.ఐ పున్నారావు తెలిపారు. సూసైడ్ గల కారణాలు తెలియాల్సి ఉందని, వాట్సాప్ లో నా చావుకి, ఎవరికీ ఎటువంటి సంబంధం లేదని పెట్టినట్టు, కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. ఈరోజు ఉదయం అతని రూము వద్దకు ఒక మహిళ వచ్చి వెళ్లిందని స్థానికులు తెలుపుతున్నారు. తల్లిదండ్రుల సమక్షంలో కిందకి దించి పోస్టుమార్టంకు ఒంగోలు రిమ్స్ కు తరలించారు. పోలీసులు లాడ్జి యాజమాన్యాలతో మీటింగ్ ఏర్పాటు చేసి లాడ్జిల్లో సిసి కెమెరాలు ఉండాని తెలిపిన, ఈ లాడ్జిలో సిసి కెమెరాలు లేకపోవడం గమనార్హం.

## విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ యాదవ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వాహకులు కుట్టుబోయిన కోటి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు, ఒంగోలులోని సంతపేట మున్సిపల్ హైస్కూల్, బాలాజీ నగర్ మున్సిపల్ హై స్కూల్ ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు, యాదవ సంఘ ప్రముఖులచే పాఠ్యపుస్తకాలతో పాటు విద్యా సామగ్రి అందించారు,గత మూడు సంవత్సరాలుగా శ్రీ కృష్ణ యాదవ్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు, రానున్న రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పతకుమారి వెంకట్రావు, కటారి శంకర్, పాశం వెంకటేశ్వర్లు, తుమ్మకూరి దొర, మల్లెబోయిన రాజు, చావలి వెంకటరమణ, రామకృష్ణ, గోపి యాదవ్, పిగిలి శ్రీనివాసరావు, చిన్ని, చంటి, సంతోష్, రావులపల్లి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.










## 22 న శ్రీగిరిలో మహిళలచే సామూహిక కుంకుమార్చన



### శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)

శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ఈ నెల 22 వ తేదీ ఉదయం 9 గంటలకు ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కల్యాణ మండపంలో సువాసినులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన దలచిన మహిళలు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

## వాతావరణంలో వేడి వాయువుల తగ్గింపు పై ఎంపీ మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)

దేశంలో వాతావరణంలో వేడి వాయువుల (ఉద్గారాలు) తగ్గింపుపై సర్వే, పథకాలు, నిధులు, తప్పు చేసిన కంపెనీలు, శిక్షలు, అవగాహనా సదస్సులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల శాఖల సహాయక మంత్రి, కీర్తి వర్ధన్ సింగ్ సమాధానమిస్తూ యునైటెడ్ నేషన్స్ ఫ్రేంవర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్‌లో భారతదేశం సభ్యత్వం కలిగినందున, వాతావరణ మార్పుల గురించి ద్వైవార్షిక నివేదికలను పంపిస్తుందని, భారతదేశం 2020లో పంపిన 4 వ నివేదిక ప్రకారం, ఉద్గారం, వేడి వాయువు 2,436 మిలియన్ టన్నులు వుండగా, 2019లో 2,646 మిలియన్ టన్నులు ఉన్నదని తెలిపారు. దేశంలో విద్యుత్ ప్లాంట్లు, కర్మాగారాలు, కార్లు విడుదల చేసే వేడి వాయువులను ఎదుర్కొనేదానికి ప్రభుత్వం "నేషనల్ ఆక్షన్ ప్లాన్ ఆన్ క్లైమేట్ చేంజ్ ద్వారా నిర్దిష్ట ప్రాంతాలలో సౌర శక్తి, మెరుగైన శక్తి సామర్థ్యం, నీరు, వ్యవసాయం, హిమాలయ పర్యావరణ వ్యవస్థ, స్థిరమైన ఆవాసాలు, హరిత దేశం, మానవ ఆరోగ్యం, వాతావరణ మార్పులపై జ్ఞానం గురించి అనేక జాతీయ కార్యక్రమాలను అమలుచేస్తాయని, రాష్ట్రాలు వాటి ప్రణాళికలను తయారు చేసుకొంటాయని తెలిపారు. వాతావరణ మార్పు అనేది ప్రపంచ వ్యాప్త సమస్య అని, ముఖ్యంగా బాగా అభివృద్ధి చెందిన దేశాలు ఆలోచన లేమీతో మితిమీరిన చారిత్రిక మరియు ప్రస్తుత ఉద్గారాలు కలుగుజేస్తున్నాయని, కాని 1850 నుండి 2019 వరకు ప్రపంచంలో విడుదల చేసే బొగ్గుపులుసు వాయువులో ప్రపంచ జనాభాలో 17 శాతం కలిగిన భారతదేశం కేవలం 4 శాతం మాత్రంకే విడుదల చేస్తుందని తెలిపారు. పర్యావరణ అవగాహన పెంపుకు పలు పర్యావరణ సంస్థలు ద్వారా కార్యక్రమాలను వాతావరణ మార్పుల శాఖ అమలు చేయుచున్నదని కేంద్ర మంత్రి తెలిపారు.


# రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కార దిశగా లోకేష్ ఢిల్లీ పర్యటన

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ లాంటివి
### ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 19)

మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రాష్ట్ర అభివృద్ధి గూర్చి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వాటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కార దిశగా, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళు గా భావించి రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కా రానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్ ను కలిసి విశాఖపట్నంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డేటా సిటీ ఏర్పాటుకు కేంద్ర సహకారంకొరకు, రాష్ట్రంలోని రైతు సోదరులకు యూరియా కొరత లేకుండా ఉండేందుకు 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కేంద్ర ప్రభుత్వం నుండి హామీ కొరకు కేంద్ర మంత్రి జేపీ నడ్డా ను, కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్షిత్ సింగ్ పూరి ని కలిసి ఆంధ్ర రాష్ట్రంలో బిపిసిఎల్ సంస్థనిర్మించే రిఫైనరీని



వేగవంతం చేయాలని, దీపం 2 పథకాన్ని ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంతో అనుసంధానం చేయాలని, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరితో కలిసి ఏపీలో కుప్పం నుండి విశాఖపట్నం వరకు రహదారులు వేగవంతం చేయాలని, కేంద్ర జల రవాణాశాఖ మంత్రి సర్వానంద సోనోవాల్‌ను కలిసి ఆంధ్ర రాష్ట్రంలో దుగరాజుపట్నం పోర్ట్‌లుతో పాటు షిఫ్ బిల్డింగ్ యూనిట్‌ను త్వరగా పూర్తి చేసి అభివృద్ధి చేయాలని, కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి అశ్విని వైష్ణవును కలిసి క్వాంటం వ్యాలీ ఆర్.టి.ఐ హెడ్‌కు ఆర్థికసహాయం వెంటనే అందించాలని, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ నుకలిసి ఆంధ్రప్రదేశ్ లో రైతు సోదరు లు పండించిన జీడి, మామిడి, మిర్చి కొనుగోలుకోసంబోర్డులనుఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు లోకేష్ సమస్యలతో కూడిన వినతి పత్రాల నుసమర్పించారు. గత ఐదు సంవత్సరాలలో గాడి తప్పిన ఏపీని అభివృద్ధిపథంలో ఉంచాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యంమన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయ సహకారాలతో రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలన్న దృక్పథంతో అహర్నిశలు కృషిచేస్తున్నట్టు ప్రజలు గమనించాలన్నారు. గత ఐదు సంవత్సరాలలో జగన్ మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం కక్షలు, కార్పన్యాలు, అక్రమ కేసులు, దౌర్జన్యాలతో రాష్ట్ర ప్రజలు భయాందోళనకు గురయ్యారన్నారు. ఆయన తమ సొంత అక్రమకేసుల పై చూపిన శ్రద్ధ రాష్ట్ర ప్రజల అభివృద్ధిని కాంక్షించకపోవడం మన దురదృష్టం అన్నారు. దీంతో రాష్ట్రం రావణ కాష్టంగా మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు వైయస్ఆర్ ప్రభుత్వానిక చరమ గీతం పాడారన్నారు. ఢిల్లీ మంత్రులతో కలిసిన వారితో మంత్రి లోకేష్‌తో పాటు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మరి కొందరు పాల్గొన్నారు.

# శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకం





### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)

క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఈ విషయంలో ఎంపీడీవోలు ప్రధాన పాత్ర పోషించాలని ఆమె చెప్పారు. ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఏపీఎంలు, పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్. శాఖల ఏఈఈలతో మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుంచి ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాల్సిన ప్రధాన బాధ్యత ఎంపీడీవోలదే అన్నారు. అందుకే డ్వామా, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యుఎస్, డిఆర్డిఏ, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులపై ప్రతి బుధవారం ఎంపీడీవో అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత సమావేశ మినిట్స్ వివరాలను తనకు పంపించాలన్నారు. ఎంపీడీవో ప్రతివారం నాలుగు సచివాలయాలను తనిఖీ చేయాలని కలెక్టర్ నిర్దేశించారు. పంచాయతీ కార్యదర్శులను రేషనలైజ్ చేయాలని, క్లాప్ మిత్రాలకు జీతాల సమస్యను పరిష్కరించాలని చెప్పారు. కాగా, తమ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు కలెక్టరుకు వివరించారు. దీనిపై ఆమె స్పందిస్తూ వర్షాలు కురుస్తున్నందున పారిశుధ్యము, తాగునీటి సరఫరాలో ఏమాత్రమూ నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకానికి కూడా ప్రభుత్వం అవకాశం ఇచ్చినందున ఈ మొక్కలు నాటేందుకు అనుకూలంగా ఉన్న ప్రస్తుత వాతావరణ పరిస్థితులను వినియోగించుకోవాలన్నారు. నీటి సంరక్షణ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయటంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెలాఖరు లోగా ఇంకుడుగుంతలు అన్నింటినీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పి.డి. జోసఫ్ కుమార్ , డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. బాల శంకరరావు, డిఆర్డిఏ పి.డి.నారాయణ, పంచాయతీరాజ్ ఎస్.ఈ. నిషాద్, డి.ఎల్.డి.వో.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఒంగోలు నగర అభివృద్ధిలో కాంట్రాక్టర్లు భాగస్వామ్యం కావాలి

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)

ఒంగోలు నగర అభివృద్ధిలో కాంట్రాక్టర్లు భాగస్వామ్యం కావాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశం హాల్ నందు కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లతో నగర అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు, నగర అభివృద్ధిలో కాంట్రాక్టర్లు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే దామచర్ల వారిని ప్రశ్నించారు. టెండర్లు పిలిచి అగ్రిమెంట్లు పూర్తయిన పనులను కూడా కొంతమంది కాంట్రాక్టర్లు ప్రారంభించకపోవడం పట్ల ఎమ్మెల్యే దామచర్ల వారిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పలువురు కాంట్రాక్టర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. చేసిన పనులకు ఇప్పటివరకు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని కొందరు కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేయగా మరి కొందరు మున్సిపల్ క్రింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వలన జాప్యం జరుగుతుందని ఎమ్మెల్యేకు వివరించారు. నగరపాలక సంస్థ నందు 70 మంది కాంట్రాక్టర్లు ఉన్నారని వారిలో కొంతమంది తక్కువ ధరలకు టెండర్లు వేసి పనులను ప్రారంభించడం లేదని అటువంటివారిని ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే దామచర్ల పరోక్షంగా హెచ్చరించారు.ఒంగోలు నగరంలో మొత్తం 415 పనులకు టెండర్లు పిలవగా వాటిలో కొన్ని పూర్తి అయ్యాయని మరికొన్ని పనులు జరుగుతున్నాయని ఇంకొన్ని ప్రారంభించాల్సి ఉందని అన్నారు,నగర పాలక సంస్థకు 45 కోట్లు బకాయిలు రావాల్సి ఉందని ,ప్రభుత్వం నుంచి మరో 50 కోట్ల రూపాయలు తోపాటు ఇతర నిధులు వచ్చే అవకాశం ఉందని నిధులు వచ్చిన వెంటనే కాంట్రాక్టర్లకు పెండింగ్ లో ఉన్న నిధులు మంజూరు చేయమని ఎమ్మెల్యే దామచర్ల హామీ ఇచ్చారు,గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని కాంట్రాక్టర్లు నగర అభివృద్ధికి సహకరించాలని అన్నారు, కష్ట కాలంలో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లను గుర్తు పెట్టుకొని వారికి తగిన రానున్న రోజుల్లో కాంట్రాక్ట్ పనులలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే దామచర్ల హామీ ఇచ్చారు,పనులు చేయని కాంట్రాక్టర్లను గుర్తించి





వారిని బ్లాక్ లిస్ట్ లో పెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ యక్కల తులసీరావుతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)

ఒంగోలు నగరంలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ది ఒంగోలు ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు గుప్తాస్ స్క్వేర్ లో నిర్వహించిన వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకల్లో పెద్ద సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో షుగర్, శాస్వకోశ నిపుణులు డాక్టర్ మహమ్మద్ జహంగీర్ సుల్తార్, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ కె.వెంకట హరీష్ కుమార్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులకు పోస్టల్ బీమా, ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ పత్రాలను, ఫోన్ పే స్కానింగ్ బాక్సలను అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు దగ్గుపాటి వెంకట్రావు మాట్లాడుతూ, అసోసియేషన్ పటిష్టానికి సభ్యులు అందరూ సహకరించాలన్నారు. సభ్యుల సంక్షేమ కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ దొడ్డా చంద్రశేఖర్, ట్రెజరర్ నబీరసూల్, గౌరవ సలహాదారులు ఉదయ్ హరి, ఉపాధ్యక్షుడు ఉప్పుటూరి చంద్రశేఖర్, ప్రసాద్, రమణ మాధవరావు, సురేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కరేడు గ్రామ పరిధిలో పొలం పిలుస్తోంది

### మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 19)

ఉలవపాడు మండల పరిధిలోని కరేడు1 కరేడు3 రైతు సేవా కేంద్రాల పరిధిలో మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వేరు శనగలో దుక్కిలో 20కేజీలు జింక్ సల్ఫేట్ ఎకరాకు వాడాలని అలాగే, పూత దశలో 200 కిలోలు జిప్సం వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఏఏ వెంకటేష్, వీహెచ్ఏ మసూద్ భాష, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కరేడు పరిశ్రమల పై సమగ్ర కార్యాచరణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 19)

కరేడు పరిశ్రమలపై జరుగుతున్న పరిణామాల, సమస్యల పరిష్కారానికి ప్రజాసత్తా సమన్వయంతో పనిచేయునున్నట్లు డిప్యూటీ కలెక్టర్ ఎం.మురళితో ప్రజాసత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పులగర శోభనబాబు తెలిపారు.మంగళవారం ఉలవపాడు మండల తహశీల్దార్ కార్యాలయంకు విచ్చేసిన డిప్యూటీ కలెక్టర్ ఎం.మురళితో పులగర శోభనబాబు మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటులు , ప్రజలకు అవగాహన, ప్రజలు,ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, ప్రభుత్వము తో సమగ్ర సమన్వయకార్యాచరణ చేపట్టనున్నట్లు శోభనబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సత్తా నాయకులు గొల్ల పోతు సూర్యనారాయణ, పల్లిపాటి బాలవర్ధి, వల్లభనేని చిన్న వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మోడ్రన్ రహదారులుగా ఒంగోలు ప్రధాన రహదారులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19) రానున్న మూడు నెలల కాలంలో ఒంగోలు నగరంలో ప్రధాన రహదారులను మోడ్రన్ రహదారులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. నగరంలోని ప్రధాన రోడ్లు అయిన ట్రంక్ రోడ్,ప్రకాశం భవనం రోడ్, కర్నూల్ రోడ్డు, గుంటూరు రోడ్,మంగమూరు రోడ్ తోపాటు మరికొన్ని రోడ్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రధాన రహదారుల్లో లెడ్ లైట్స్,పార్కింగ్ బోర్డులు,మార్కింగ్ లైన్స్,సర్కిల్స్ లైన్స్,ట్రీస్ వంటి వాటితో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. అభివృధి పనులు ప్రారంభించి మూడు నెలల కాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు నగర పాలక సంస్థ కమిషనర్ ను ఆదేశించారు. దీంతో ఒంగోలు నగరం సరికొత్త హంగులతో ప్రజలను ఆకర్షింపజేయనుందన్నారు.

# సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**కరేడు, అలగాయపాలెం సచివాలయాలలో ఆకస్మిక తనిఖీలు**







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 19) ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల పనితీరును, సమయపాలనను పరిశీలించేందుకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఉలవపాడు మండలంలోని కరేడు, అలగాయపాలెం గ్రామ సచివాలయాలను మంగళవారం ఎమ్మెల్యే ఇంటూరి అకస్మాత్తుగా సందర్శించారు. ప్రజాసేవలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను హెచ్చరించారు. ఎమ్మెల్యే సచివాలయంలో అటెండెన్స్, మూవ్‌మెంట్ రిజిస్టర్ లను పరిశీలించారు. విధులకు ఎంతమంది హాజరయ్యారు, అనుమతి లేకుండా బయటకు వెళ్లిన సిబ్బంది ఎవరు అనే వివరాలను క్షుణ్ణంగా ఆరా తీశారు. విధుల్లో లేని సిబ్బంది ఎక్కడికి వెళ్లారనే దానిపై అక్కడికక్కడే ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడికి వచ్చిన స్థానిక ప్రజలతో మాట్లాడి, సచివాలయంలో అందుతున్న సేవల గురించి, సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉలవపాడు తహసిల్దార్ కార్యాలయాన్ని వెళ్లారు. తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి, వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడారు. వీలైనంత త్వరగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు..

# ఉపాధ్యాయుడు పై విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 19) తర్లుపాడులోని ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు సరిగా చదువు చెప్పడంలేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడు యం. షా బుద్దీన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. టైంకి రాకపోవడంతో పాటు మధ్యాహ్నం తర్వాత స్కూల్లో లేకుండా పోతుండడంపై వారు నిలదీశారు. ఉర్దూలో బోధించాల్సిన పాఠాలు ఇంగ్లీషులో చెప్తుండడం, సిలబస్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం పై వారు ఎంఈఓ సుజాతకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ పాఠశాలకు చేరుకుని తల్లిదండ్రులకు నచ్చచెప్పారు. గతంలోనే ఉపాధ్యాయుడి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించానని ఉన్నతాధికారులకు ఉపాధ్యాయునిపై రిపోర్ట్ పంపుతానని తల్లిదండ్రులకు ఎంఈఓ హామీ ఇచ్చారు.

# గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

## పోలీస్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## నాగులుప్పలపాడు ఎస్ఐ రజియా సుల్తానా




(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, ఆగస్టు 19)

నాగులుప్పలపాడు మండల ప్రజలకు నాగులుప్పలపాడు ఎస్ఐ రజియా సుల్తానా బేగం ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు, మండల హెడ్ క్వాటర్‌లో చిన్నా, పెద్దా తేడా లేకుండా వినాయక చవితి ఎప్పుడెప్పుడు వస్తుందా? అని ఎదురుచూస్తున్న గణేశ్‌పండుగకు సమయం ఆసన్నమైంది. ఈ నెల 27న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రారంభమైన నాటి నుంచి 3వ రోజు, 5వ రోజు, 9వ రోజు, 11వ రోజు ఇలా ఊరేగింపు, నిమజ్జనం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే 27వ తేదీ నుండి మహా నిమజ్జన కార్యక్రమాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో వినాయకచవితి ఉత్సవాల నిర్వహణకు నాగులుప్పలపాడు పోలీసులు మార్గదర్శకాలను జారీ చేశారు.

గణేశ్ మండపాల ఏర్పాటు మొదలు నిమజ్జనం వరకు అన్ని నిబంధనలను పాటించడంతో పాటు, ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని నాగులుప్పలపాడు ఎస్సై రజియా సుల్తానా బేగం స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలంటూ ఎస్సై కోరారు. గణేశ్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నిర్వాహకులు ఈ నెల 27వ తేదీ నుంచి సెప్టంబర్ 6వ తేదీ వరకు మండల పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఎస్సై రజియా సుల్తానా స్పష్టం చేశారు.

**దరఖాస్తులపై సమీక్ష**

ఇందుకోసం పోలీస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఎస్సై తెలిపారు. వచ్చిన దరఖాస్తులపై పోలీసులు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి అనుమతులు మంజూరు చేస్తారన్నారు. గ్రామస్థాయిలో ఏ ప్రదేశంలో వినాయక మండపం ఏర్పాటు చేస్తారు? ఎప్పుడు, ఎక్కడ నిమజ్జనం చేస్తారు? ఏ దారి గుండా ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది? అందుకు సంబంధించిన వాహనాలు మరియు వాహనాలకు సంబంధించిన పత్రాలు డ్రైవింగ్ లైసెన్సులు... అనే అంశాలతో కూడిన పూర్తి వివరాలు దరఖాస్తులో పొందుపర్చాల్సి ఉంటుందన్నారు.

**ఎన్వోసీ సర్టిఫికెట్**

గణేశ్ మండపాలు ఏర్పాటు చేసేందుకు ఎంచుకున్న స్థలానికి సంబంధించిన యజమానుల నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై రజియా సుల్తానా బేగం తెలిపారు. వివాదాస్పద ప్రదేశాలతో పాటు యజమానులు అనుమతించకపోయినా ఆయా ప్రదేశాల్లో ఎట్టి పరిస్థితుల్లో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేయకూడదని తేల్చిచెప్పారు.

సెల్లార్లు, కాంప్లెక్సుల్లో నిర్వహించే ఉత్సవాలకు కూడా పోలీసుల అనుమతులు తప్పనిసరి. అలాగే మండపాలకు సంబంధించి కరెంట్ కోసం విద్యుత్‌శాఖ నుంచి తప్పని సరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

**డీజే బాక్సులకు అనుమతి తప్పనిసరి!**

గణేశ్ మండపాల వద్ద 2 స్పీకర్ బాక్సులకు మించి వాడకూడదని పోలీసులు తేల్చి చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ స్పీకర్ బాక్సుల వినియోగంపై నిషేధం విధించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. మండపాల వద్ద కమిటీ సభ్యులు వాలంటీర్లు బ్యాడ్జీలు ధరించి, భద్రతతో పాటు అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షించాలి.

అగ్నిప్రమాదాలు జరగకుండా ముందుస్తు చర్యలతో పాటు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి. మండపాల వద్ద కరెంట్ తీగలను లేకుండా చూసుకోవాలి. ఇందుకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే తమ పరిధిలోని నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మరిన్ని వివరాలను సంప్రదించవచ్చని సూచించారు. గణేష్ ఉత్సవాల కోసం మండపాలు ఏర్పాటు చేయడానికి, విగ్రహాలు ప్రతిష్ఠించడానికి, మరియు ఊరేగింపులు నిర్వహించడానికి పోలీసుల నుండి అనుమతి తీసుకోవడం తప్పనిసరి అన్నారు.

**అనుమతులు ఎక్కడ తీసుకోవాలి**

పోలీస్ స్టేషన్లలో ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. విద్యుత్ సరఫరా కోసం సంబంధిత విద్యుత్ సంస్థ నుండి అనుమతి తీసుకోవాలి. అనుమతి పొందడానికి అవసరమైన పత్రాలను విగ్రహం ఏర్పాటు చేసే స్థలం యజమాని నుండి ఎన్‌వోసీ అంటే (నో అబ్జెక్షన్ సర్టిఫికేట్) అవసరమైన ఇతర పత్రాలు, మండపం. ఊరేగింపు వివరాలు. నిబంధనలు అనుమతి పొందిన ప్రదేశాలలో మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలి. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్ల వాడకంపై నిషేధం ఉంటుంది. వివాదాస్పద ప్రదేశాలలో మండపాలు ఏర్పాటు చేయకూడదు. శాంతి, సామరస్యంతో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. వినాయకుని మండపాల సమీప ప్రాంతంలో ఎవరైనా మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ విగ్రహం దగ్గర ఆయా కమిటీల సభ్యులు సీసీ కెమెరాల ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షాకాలం సందర్భంగా విద్యుత్ తీగలతో జాగ్రత్తలు వహించాలి. గతంలో గొడవలు జరిగిన ప్రాంతంలో ఆంక్షలతో కూడిన అనుమతులు ఉంటాయన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన యాప్ ద్వారా పూర్తి అనుమతులు పొందాలి. సైలెంట్ జోన్ లో మాత్రమే డీజే సౌండ్స్ ఉండాలన్నారు. ముఖ్యంగా కమిటీ సభ్యులులను ముందుగానే బైండోవర్ చేస్తామని ఎస్ఐ తెలిపారు.

# అప్పుల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న నాయకుడు చంద్రబాబు నాయుడు

## తీర ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

## ఎమ్మెల్యే ఇంటూరి

## రూ.2.45 కోట్లతో నూతన బీటీ రోడ్డుకు భూమిపూజ







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 19)

అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే ఉందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. నియోజకవర్గంలోని తీర ప్రాంత అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీలో నాబార్డ్ నిధులు రూ. 2.45 కోట్లతో నిర్మించనున్న కరేడు ర్యాంపు నుండి రామాయపట్నం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో ఒక్క కొత్త ఆర్%డ%బి రోడ్డు గానీ, పంచాయతీ రోడ్డు గానీ నిర్మించిన దాఖలాలు లేవని రోడ్లపై ప్రయాణించాలంటే ప్రజలు నరకయాతన అనుభవించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రజల ప్రయాణ సౌకర్యార్థం రోడ్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం అని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత ప్రభుత్వం చిన్నాభిన్నం చేసినప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలపడానికి నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని, మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, రైతుల కోసం అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. అంతకుముందు, కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు కరేడు గ్రామస్థులు, నాయకులు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, రాంబాబు, మెట్ట శ్రీనివాస్ రెడ్డి, జెట్టి సుబ్బరామిరెడ్డి, బాల మురళి, వాయల శీను, వెంకట్రామిరెడ్డి, గొల్లపోతు యానాది, బెల్లం కృష్ణమోహన్, సుదర్శి శ్రీను, బ్రహ్మారెడ్డి, అమరనేని హరిబాబు, అమ్మనబ్రోలు రమేష్, మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ఆర్,బి అధికారులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com



# అంతులేని అబద్ధాలు, అసత్య ప్రచారాలకు కేరాఫ్‌గా జగన్, వైసీపీ

## మెగా కిసాన్ మేళా ప్రారంభంలో అచ్చెన్నాయుడు, జీవీ, కన్నా ధ్వజం

## వినుకొండలో మెగా కిసాన్ మేళాలను ప్రారంభించిన అచ్చెన్నాయుడు, జీవీ









(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 19)

రైతుల సాగు మెళకువలు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన మెగా కిసాన్ మేళా వేదికగా వైకాపా విమర్శలనూ గట్టిగా తిప్పికొట్టారు కూటమి ప్రభుత్వం ప్రముఖులు. ప్రజలు 151 నుంచి 11 స్థానాలకు పడేసినా బుద్ధి తెచ్చుకోకుండా అంతులేని అబద్ధాలు, అసత్య ప్రచారాలకు జగన్, వైకాపా కేరాఫ్‌గా మారారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మారెడ్డి మండిపడ్డారు. ఫేక్ వీడి యోలు, తప్పుడు సమాచారంతో రాజధాని అమరావతిపై ఇకనైనా విషం చిమ్మడం మానక పోతే రాష్ట్ర ద్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. వినుకొండ మార్కెట్ యార్డులో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మెగా కిసాన్ మేళా జరిగింది. చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు ఈ మేళాను ప్రారంభించా రు. ఈ సందర్భంగా నూతన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్, ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమ, ఉద్యానశాఖ, మత్స్యశాఖ, బ్యాంకింగ్ సేవలు తదితర రంగాలకు చెందిన 150 స్టాళ్లు ఏర్పాటు చేశారు. శాస్త్రవేత్తలు రైతులకు పంటల రక్షణ, అధిక దిగుబడి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉద్యాన పంటల పెంపకం, డెయిరీ, ఫౌల్ట్రీ, చేపలు, గొర్రెల పెంపకం వంటి అనుబంధ రంగాల్లో లాభాలు సాధించే మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు తెలుగుదేశం పార్టీ 43 ఏళ్ల చరిత్రలో అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఎల్లప్పుడూ ప్రజల కోసం పని చేసిందన్నారు. కానీ 2019లో ఒక దుర్మార్గుడు తప్పుడు హామీలిచ్చి సీఎం అయ్యాక తెదేపా నాయకులు, కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని జగన్ నాటి అరాచక పాలనపై చురకలు వేశారు. గతేడాది ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ పిలుపు మేరకు కూటమి గెలిచి 164 సీట్లు సాధించిందన్న ఆయన ఈ విజయం కార్యకర్తల త్యాగ ఫలితమని కొనియాడారు. ప్రధాని మోదీ నేతృత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రానికి ఊహించలేనంత సాయం అందిస్తోందన్న అచ్చెన్న అబద్ధాల మీద పుట్టిన పార్టీ, అబద్ధాల నాయకుడు జగన్ ఇప్పుడు కూడా అదే దుష్ప్రచారాలు కొనసాగిస్తు ఉండడం విచారకరమన్నారు. ఇకనైనా బుద్ధి మార్చుకోకపోతే త్వరలో ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర రైతులు ఆర్థిక ప్రగతిలో నెంబర్‌వన్‌గా ముందుకు వెళ్లాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయమన్నారు. అందుకే ఉద్యాన పంటలకు పెద్దఎత్తున రాయితీలు ఇస్తున్నామ ని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుకు ఎకరానికి రూ.57 వేల రాయితీ, పండ్ల తోటలకు ఎకరానికి లక్ష వరకు రాయితీ ఇస్తూ రైతుల ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. వైసీపీ పెట్టిన బకాయిలను చెల్లించడంతో పాటు ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నారన్నారు. ఇందుకు పూర్తి విరుద్ధంగా అయిదేళ్లు పాలించి ఇప్పుడు మొసలి కన్నీళ్లు కార్చుతున్న జగన్‌రెడ్డి నిజానికి రైతు ద్రోహి, శత్రువని మండిపడ్డారు. వైసీపీ ఐదేళ్ల రాక్షస పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, జగన్ పాలనలో రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం రెండోస్థానంలో నిలిచిందన్నారు. రైతులకు కనీసం పంటల బీమా చెల్లించలేని అసమర్థుడు జగన్ అని ధ్వజమెత్తారు. అయినా ఇప్పటికీ దుర్మార్గపు విమర్శలు, దుష్ప్రచారాలు చేస్తున్నారని, సాక్షి పత్రిక, ఛానెల్‌తో పాటు జగన్‌కి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడమే పరిపాటిగా మారిందన్నారు. నాడు పులిచింతల గేట్లకు గ్రీజు పెట్టడం చేతగాని దద్దమ్మలు, గుండ్లకమ్మ గేట్లకు మరమ్మతులు చేయించడం చేతగాని అసమర్థులు ఇప్పుడు ప్రకాశం బ్యారేజీ వద్ద ఒక్కగేటు మొరాయిస్తే బ్యారేజీ కొట్టుకు పోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మునిగి పోయిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇప్పటికైనా దుష్ప్రచారాలు ఆపాలని లేకపోతే ప్రజలు వైసీపీ నాయకుల వీపులు విమానం మోత మోగిస్తారని మండిపడ్డారు. కొండవీటి వాగు వద్ద కాస్త నీళ్లు వస్తే ఫేక్ వీడియోలు తెచ్చి అమరావతి మునిగిపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వినుకొండ, పల్నాడు ప్రాంతంలో పశు సంపద ఎక్కువగా ఉందన్న చీఫ్‌విప్ జీవీ ఈ ప్రాంత అవసరాల కోసం వెటర్నరీ కాలేజీ ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడిని కోరారు. వినుకొండ ప్రాంతంలో చేపల పెంపకాన్ని కూడా ప్రోత్సహిస్తున్నారని, రొయ్యల చెరువులు కూడా ఉన్నాయని, వారందరికీ విద్యుత్ రాయితీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ ఏడాది 14 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, వారందరికీ రాయితీలు వచ్చేలా చూడాలని కోరారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఈ మేళాను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఐదేళ్లు జగన్ పాలనలో ప్రజలు రాక్షసపాలన అనుభవించార న్న ఆయన ఇప్పుడు రాష్ట్రం డబుల్ ఇంజిన్ సర్కార్ కింద శాంతి భద్రతలతో పాటు అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమాంతరంగా పొందుతోందన్నారు. రాష్ట్రంలో 2014-19 మధ్యలో ఇచ్చిన సంక్షేమం ఏ పార్టీ ఏ ప్రభుత్వం ఇవ్వలేదన్న ఆయన 2019లో ఓటమి కారణం చేసిన అభివృద్ధిని ప్రజల ముందు చెప్పకపోవడమే. వైసీపీ చేసే అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టకపోవడమే ప్రధాన కారణం అన్నారు. ఇప్పటికీ జగన్, అతని సోషల్ మీడియా బృందం అదే అసత్యాలు ప్రచారం చేస్తూనే ఉన్నారని వాటిని ఎక్కడికక్కడ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య యుతంగా పాలించే కూటమి పాలనకు ప్రజలందరీ ఆశీస్సులు ఉండాలని కోరారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న ప్రజల మధ్య జగన వైకాపా కుంపటి పెట్టాలని చూస్తున్నారని, రేపో మాపో ఆయన జైలుకు పోతే వీళ్లందరూ రోడ్లెక్కి పెట్రోల్ పోయించుకున్నట్లు నటించాలని, వారే అగ్గిపుల్ల గీస్తారని హెచ్చరించారు. వైసీపీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నామని, పెట్రోల్ మీరు పోసుకుంటే అగ్గిపుల్ల జగన్‌రెడ్డి గీయిస్తాడని, మీ కుటుంబాల కోసం అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.. కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ మెగా కిసాన్ మేళాలో రైతులఆదాయం పెంపు, ఏ పంటలు సాగుచేస్తే మేలు, ఎలాంటి ఎరువులు, పురుగుమందులు, ఎంత మోతాదులో వాడాలనే దానిపై అవగాహన కల్పించేదానికి వ్యవసాయ, ఉద్యానశాఖలు సంయుక్తంగా ఈ స్టాళ్లను ఏర్పాటు చేశారన్నారు. ఎరువులకు ఎక్కడా కొరత లేదని, రైతులెవరూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. యూరియా, డీఏపీ సహా అన్నీ రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





**ట్రాక్టర్ల ప్రదర్శన :** మెగా కిసాన్ మేళా సందర్భంగా నియోజకవర్గంలోని రైతులు, కార్యకర్తలు, కూటమి నాయకులు కలిసి 350 ట్రాక్టర్లతో నిర్వహించిన భారీ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంత్రి అచ్చెన్నాయుడు స్వయంగా ట్రాక్టర్ నడపగా, ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, కన్నా లక్ష్మీనారాయణ పక్కన కూర్చుని రైతులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు.

# అదనపు బస్సుకు మార్కాపురం డిపో డియం నరసింహాలుకు వినతిపత్రం అందజేత


(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 19)

తర్లుపాడు మండల కేంద్రం అయిన మార్కాపురం నుండి తర్లుపాడు మీదుగా కంభం, మార్కాపురం నుండి తర్లుపాడు మీదుగా తాడివారిపల్లి గ్రామం కు అలాగే కనిగిరి కి ఆధనంగా బస్సులు నడపాలని తర్లుపాడు జనసేన నాయకులు మార్కాపురం డిపో డియం నరసింహాలుకు వినతిపత్రం అందజేశారు. గతం లో చెన్నారెడ్డి పల్లి, కంభం కు చాలా సర్వీసులు నడిపేవారని ఆ సర్వీసులు నిలిపివేయడం తో ప్రజలు అసౌకర్యం కలుగుతుంది అని, అదనపు బస్సు సర్వీసులు నడపాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు సొసైటీ చైర్మన్ వెలుగు క్రాంతి కుమార్ , జనసేన నాయకులు సిద్ధం కృష్ణ వేణి,మిర్యాల వాసవి ప్రియ, గంజరపల్లి మహేష్, పఠాన్ కరీముల్లా, గుంటు మోషే, కొండెబోయిన సునీల్, ముప్పా సురేష్, వన్నెబోయిన వెంకటేష్, సయ్యద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ మైక్రో క్రెడిట్ ప్లాన్స్‌ను త్వరగా ఆమోదించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 19)

డిజిటల్ మైక్రో క్రెడిట్ ప్లాన్స్ ను త్వరగా ఆమోదించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బ్యాంకర్లకు సూచించారు. డిఆర్డిఏ లోని పొదుపు సంఘాల మహిళలకు రుణాల మంజూరు పై మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని పరిస్థితిని డిఆర్డిఏ పిడి నారాయణ ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. పొదుపు సంఘాల మహిళలు రుణాలను తిరిగి చెల్లించడంలో చురుకుగా ఉన్నారని ఆయన తెలిపారు. గతంలో వీరికి రుణాలు మంజూరు చేయడానికి గ్రూపులోని సభ్యులందరూ సంతకాలు చేసిన పత్రాలను బ్యాంకులకు సమర్పించే వారని చెప్పారు. ఇప్పుడు బయోమెట్రిక్ వేలిముద్ర వేయటం ద్వారా గ్రూపు సభ్యులు తమ అంగీకారం తెలుపుతున్నారని వివరించారు. నూతనంగా ప్రవేశపెట్టిన ఈ విధానం ద్వారా మైక్రో క్రెడిట్ ప్లాన్స్ ను బ్యాంకులు ఆమోదించటంలో కొంత జాప్యం జరుగుతున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియలో ఏమైనా మార్పులు చేర్పులు చేసుకునేందుకు ఎడిట్ ఆప్షన్ ను వచ్చే నెలలో ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా మైక్రో క్రెడిట్ ప్లాన్స్ ను బ్యాంకర్లు ఆమోదిస్తే ఎంత మొత్తంలో పొదుపు సంఘాలకు రుణాలు అవసరమో ఒక అవగాహన వస్తుందని పీడీ చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ త్వరగా ఈ తాత్కాలిక డిజిటల్ అప్రూవల్స్ ను ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ విషయాల్లో బ్రాంచ్ మేనేజర్లకు అవగాహన కల్పించేలా గురు, శుక్రవారాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని చెప్పారు. బ్యాంకర్లకు ఏపీఎంలు కూడా అందుబాటులో ఉండేలా చూడాలని పీ.డీ.ని ఆమె ఆదేశించారు. మైక్రో క్రెడిట్ ప్లాన్స్ ను ఆమోదించడములో జిల్లా స్థానం మెరుగ్గా ఉండాలని ఆమె అన్నారు. అంతేకాకుండా డ్వాక్రా సంఘాల మహిళలు చేస్తున్న పొదుపు డబ్బులలో 75% ఫిక్స్ డిపాజిటివ్ చేయాలని, మిగతా 25 శాతం డబ్బులను అంతర్గత రుణాలకు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. పది రోజులలో ఈ మేరకు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం.రమేష్, బ్యాంకుల రీజినల్ మేనేజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సేవలో జనసేవాదళ్ శిక్షణా కార్యక్రమం

## దేశంలో అగ్ని ప్రమాదాలు వరదలు తుఫానులు, ఉప్పెనలు సంభవించినప్పుడు ప్రజాసేవలో నిమగ్నమయ్యేదే జన సేవాదళ్

## ఒంగోలు నగరంలో జరిగే సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయండి

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగష్టు 19)**

ఒంగోలు నగరంలో ఆగస్టు 23, 24, 25 తేదీలలో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని అజాద్ నగర్ కాలనీలో జరిగిన జనసేవాదాలు శిక్షణ శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ జనసేవాదళ్ ప్రజారక్షణలోనూ దేశంలో మత కలహాలు సంభవించినప్పుడు మతోన్మాదుల బారి నుండి మైనారిటీ ప్రజలను కాపాడుటలోనూ దేశంలో వరదలు తుఫానులు ఉప్పెనలు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఇబ్బంది పడుతున్న ప్రజలసేవలో నిమగ్నమై వారికి సేవలు అందించుటలోను దేశంలో జన సేవాదళ్ కు ఒక చరిత్ర ఉందని అన్నారు. మంగళవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ వినుకొండ నియోజక వర్గంలో ఉన్న శాఖల ఆధ్వర్యంలో పట్టణంలోని ఆజాద్ నగర్ లో జనసేవాదళ్ శిక్షణా కార్యక్రమం జరుగుతోందన్నారు.దేశ ప్రజలకు అత్యవసర పరిస్థితులలో ప్రజలు ఇబ్బంది పడుతున్న సమయంలో వారికి సేవలు అందించుటకు సుశిక్షితులైన కార్యకర్తలను తయారు చేయుటకు జనసేవాదళ్ కార్యకర్తలు సైనికుల వల్లే ప్రజాసేవలో నిమగ్నమై పనిచేస్తారని అలా చేయుటకు యువకమ్యూనిస్టులను తయారుచేసి శిక్షణ శిబిరాలను నిర్వహించి క్రమశిక్షణ గలిగిన జనసేవా దళ్ కార్యకర్తలను తయారు చేయడం జరుగుతుందని పార్టీ ర్యాలీలు బహిరంగ సభలు జరిగినప్పుడు వీధులలో పట్టణాలలో క్రమశిక్షణ కలిగిన ర్యాలీ నిర్వహించాలంటే జనసేవాదళ్ ఇన్న క్టర్లు ముందుండి ప్రజలకు ఇబ్బంది లేకుండా ర్యాలీలు నిర్వహిస్తారని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్రమహాసభలు ఒంగోలు నగరంలో ఆగస్టు 23, 24, 25 తేదీలలో జరుగుతున్న సందర్భంగా ప్రారంభ రోజైన 23వ తేదీన రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేయు పార్టీ శ్రేణులు ప్రజా సంఘాలతో వేలాది మందితో గొప్ప ప్రజాప్రదర్శన జరుగుతుందని అనంతరం భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభలో సిపిఐ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే నారాయణ జాతీయ రైతు సంఘం నాయకులు రావుల వెంకయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే. రామకృష్ణ సహాయ కార్యదర్శులు కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు కామ్రేడ్ జేవి సత్యనారాయణమూర్తి తదితర రాష్ట్ర ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారు కావున పల్నాడు జిల్లా ఏడు నియోజకవర్గాల నుండి పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని 23వ తేదీ జరుగు ప్రజాప్రదర్శన బహిరంగ సభలను జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంద్ర పాటి సైదా, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, మండల కార్యదర్శులు పిన్న బోయిన వెంకటేశ్వర్లు, కే మల్లికార్జున, కొండ్రముట్ల సుభాని, షేక్ కిషోర్, ఏఐవైఎఫ్ నాయకులు మరియబాబు, షేక్ మస్తాన్, వెంకటేశ్వర్లు, స్కైలాబ్, రమణ, లక్ష్మి, దేవమ్మ కార్యకర్తలు శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు.



## ఆత్మ ఆధ్వర్యంలో వివిధ పంటలలో యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ





**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఆగష్టు 19)**

మండలంలోని శివరాయునిపేట గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ అధ్యక్షతన వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం వేసిన పంటలలో వాటి యాజమాన్య పద్ధతులను రైతులకు తెలియజేశారు. అదేవిధంగా రైతులందరూ వేసిన పంటలను పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి కాకర్ల రైతు సేవా కేంద్రం పరిధిలో 13 మంది రైతులకు బ్యాంకు కి ఆధార్ లింక్ కానందున వారికి నగదు జమ కాలేదని, వారు కూడా త్వరగా ఆధార్ కి బ్యాంకు లింక్ చేసుకుంటే రెండో విడతలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిటిఎం నాగభూషణం మాట్లాడుతూ రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే 155251 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీను, కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీను, కోటిరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు స్కూల్ యూనిఫాంలు అందించిన బిజెపి నాయకులు వైసీ యోగయ్య యాదవ్







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగష్టు 19)**

ఒంగోలు హౌసింగ్ బోర్డు కాలనీ మోడల్ టౌన్ లో ఉన్న బొమ్మరిల్లు అనాధాశ్రమంలో మేనేజ్మెంట్ వారి అభ్యర్ధన మేరకు తల్లి తండ్రులను కోల్పోయిన బాల బాలికలు, కేంద్రీయ విద్యాలయం, ఇతర స్కూళ్ళలో చదువుకుంటున్న పిల్లలందరికీ స్కూల్ యూనిఫామ్‌లు దాదాపు 50 మందికి ఒంగోలు బిజెపి నాయకులు వైసీ యోగయ్య యాదవ్ మంగళవారం అందజేశారు. ఇటీవల అమెరికా నుండి ఇండియాకు విచ్చేసిన ఆయన తన కుమార్తె యానం సబిత తన భర్త సమర్జిత్ వారి కుమార్తెలు సిమ్రాన్, సారికల చేతుల మీదుగా అందరికీ యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారికి బొమ్మరిల్లు ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

## నూతన సబ్ కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగష్టు 19)**

కందుకూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ దామోర హిమ వంశీని మంగళవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గంలోని పలు విషయాల పై సబ్ కలెక్టర్‌తో ఎమ్మెల్యే చర్చించారు.

# చెరువులో దిగి యువకులు మృతి







**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగష్టు 19)**

ఈత సరదా ఇద్దరు యువకు ప్రాణాలను బలిగొన్నది. వివరాలలోకి వెళితే కనిగిరి టౌన్‌కు చెందిన నక్కల తిప్పకు చెందిన బొందలపాటి శివప్రసాద్ (19), శంఖవరం గ్రామానికి చెందిన ఏనుగంటి గౌతం (17) అను ఇద్దరు యువకులు ఈ నెల 17వ తేదీ ఉదయం సుమారు 10 గంటలకు సీఎస్ పురం మండలంలోని భైరవకోన జలపాతం చూడడానికి వెళ్తున్నామని చెప్పి ఇంటి నుంచి బయలుదేరి వచ్చారు. అనంతరం ఈ నెల 19వ తేదీన మధ్యాహ్నం సుమారు 12.30 గంటలకు పునుగోడు గ్రామం కనిగిరి మండలం గ్రామస్తులు కొందరు కనిగిరి ఎస్ఐకి ఫోన్ చేసి పునుగుడు చెరువులో ఇద్దరు వ్యక్తులు మునిగి మరణించి నీటిపై తేలుతున్నారని సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్,, కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, కనిగిరి ఎస్సై టి శ్రీరామ్, కనిగిరి తహసిల్దార్ ఏ.వి. రవిశంకర్ వారి సిబ్బందితో కలసి పనుగోడు చెరువు వద్దకు వచ్చి చెరువులో తేలాడుతున్న ఇద్దరు వ్యక్తులను వారి సిబ్బంది సాయంతో బయటకు తీసి పరిశీలించారు. వారు ఇద్దరు పైన చెప్పబడిన వ్యక్తులుగానే నిర్ధారించుకుని వారి బంధువులకు తెలిపి వారిద్వారా తెలియడంలో పైన తెలిపిన ఇద్దరు వ్యక్తులు పూనునుగోడు చెరువు వద్దకు ఈత కొట్టు నిమిత్తం వచ్చి సదరు చెరువులో దిగి, ప్రమాదవశాత్తు చెరువులో మునిగిపోయి మరణించినట్లు తెలిసింది. తల్లిదండ్రులు వారి పిల్లలను బయటికి వెళ్లినప్పుడు ఏం చేస్తున్నారు తెలుసుకుంటూ తగిన జాగ్రత్తలు పాటించాలని కనిగిరి పోలీసులు తెలిపారు.

## కనిగిరిలో సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగష్టు 19)**




ఒంగోలు వేదికగా ఈ నెల 20 నుంచి 25 వరకు నిర్వహించనున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం కనిగిరిలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక దర్శి చెంచయ్య భవనం నుంచి ప్రారంభించి, గార్లపేట రోడ్డు, ఎమ్మెస్సార్ రోడ్, వైయస్సార్ రోడ్డు మీదుగా కందుకూరు రోడ్డు మీదగా ప్రధాన రహదారులలో ఈ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ నీ ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ జిపి రామారావు మాట్లాడుతూ వందేళు పూర్తి చేసుకున్న భర్త కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిందని ఎన్నో సమరశీల త్యాగాలతో రాజ్యాంగ పరిరక్షణ కోసం బడుగు బలహీన వర్గాల క్షేమం కోసం నిరంతరం అనేక పోరాటాలు చేసి భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఈ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు మొట్టమొదటిసారిగా ప్రకాశం జిల్లాలో ఒంగోలులో జరగనున్నందున ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ ర్యాలీలో పాల్గొన్న సిపిఐ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘ నాయకులు, యువజన సంఘం నాయకులు , ప్రజలు సిపిఐ మహాసభలు విజయవంతం కావాలి అంటూ నినాదాలు చేస్తూ భారీ ప్రదర్శన చేశారు.



## దివ్యాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో సమావేశం




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగష్టు 19)**

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల రీ వెరిఫికేషన్ పేరుతో నోటీసులు అందుకున్న వారితో వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావుతో గురువారం ఉదయం 10 గంటలకు కనిగిరిలో వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించడం జరుగుతుందన్నారు. కావున నోటీసులు అందుకున్న దివ్యాంగులు ఈ సమావేశంలో హాజరు కావాలని కోరారు. వికలాంగుల హక్కుల వేదిక, కనిగిరి నియోజకవర్గ కమిటీ, 9440565496ను సంప్రదించాలని కోరారు.

## రైతులంతా పంట నమోదు చేయించుకోవాలి

### ఏవో వెంకటేష్





**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఆగష్టు 19)**

మండలంలోని కాకర్ల, శివరాయునిపేట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులంతా ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు వేసిన పంట పొలాలన్నీ పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ పంట నమోదు వలన రైతులకు మద్దతు ధర, నష్టపరిహారం, ఇన్సూరెన్స్, సున్నా వడ్డీ రాయితీ తదితర పథకాల అమలుకి పంట నమోదు తప్పనిసరి అని రైతులకు తెలియజేశారు. అనంతరం క్షేత్ర పర్యటన చేసి పంట నమోదు జరుగు విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీను, కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీను, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మోడిఫైడ్ సైలెన్సర్ల వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ శివనాగరాజు





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగష్టు 19)**

మంగళవారం కందుకూరు పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్ లు పెట్టుకుని వాయు శబ్దం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై కందుకూరు పట్టణ పోలీసులు వాహన తనిఖీలు చేస్తూ మోడిఫైడ్ సైలెన్సర్ లు పెట్టుకున్న వారిని గుర్తించి అక్కడికక్కడే సైలెన్సర్లు ఊడదీయించి వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ పులి శివ నాగరాజు మాట్లాడుతూ మోడీఫైడ్ సైలెన్సర్లు బిగించుకొని ఎక్కువ శబ్దం చేయడం వలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతారని అటువంటి సైలెన్సర్లు వాడుతున్నవారు తక్షణమే వాటిని తొలగించాలని,మోడిఫైడ్ సైలెన్సర్ లు ఉపయోగించే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే సదరు వాహనాలను సీజ్ చేస్తామని కూడా హెచ్చరించారు.